



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

మంగళవారం 16 సెప్టెంబరు 2025 పేజీలు 8




4 లో

అభివృద్ధి మౌలిక వసతుల కల్పనకు కృషి ఎమ్మెల్యే ముత్తుముల



రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ల సమావేశానికి హాజరైన ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు

# మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు చిరస్మరణీయం




**నగర అభివృద్ధిలో ఇంజనీర్లు భాగస్వాములు కావాలి**

**అసోసియేషన్‌కి ఒంగోలులో స్థలాన్ని కేటాయిస్తాం**

**ఇంజనీర్స్ డే వేడుకల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

**ఒంగోలు, మేజర్‌న్యూస్ :** నగర అభివృద్ధిలో ఇంజనీర్లు భాగస్వాములు కావాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. సోమవారం ఇంజనీర్స్ డేను నగరంలోని కేబి రెస్టారెంట్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే దామచర్ల, మేయర్ గంగాడ సుజాతలు ముందుగా శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ నవ భారత నిర్మాత,




భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. అప్పటి కట్టడాలు ఇప్పటికీ అలానే ఉన్నాయన్నారు. సమాజ అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకం అన్నారు. తన సంపాదనలో కొంత సమాజ అభివృద్ధికి కేటాయించాలన్నారు. జిల్లా ఇంజనీర్ల అసోసియేషన్‌కు స్థలాన్ని కేటాయిస్తానని తెలిపారు. అంతే కాకుండా ఒక ప్రాంతానికి విశ్వేశ్వరయ్య పేరును పెడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులు రాజు, సభ్యులు, ఇంజనీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -**



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బద్దిపూడి గ్రామంలో పేదల సంక్షేమం, గ్రామాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. గ్రామాభివృద్ధిలో భాగంగా 16 లక్షల మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నూతన సీసీ రోడ్ల నిర్మాణా నికి ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో రోడ్ల నిర్మాణం పూర్తిగా నిలిచిపోయిందని, ప్రజలు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారని విమర్శిం చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో ప్రతి గ్రామంలో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. బద్దిపూడి గ్రామానికి చెందిన 37 కుటుంబాలవారు

మిగతా 6లో...

# 17న ఎంపి మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 17వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈనెల 14వ తేదీన ఒంగోలుకు రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు స్థానిక రామ్ నగర్ 2వ లైన్‌లో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10కి ఒంగోలులో ప్రభుత్వ సర్వజన వైద్య శాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించు స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ కార్యక్రమంలో పాల్గొంటారు. 10.30కి ఒంగోలులో కర్నూలు రోడ్డులో శ్రీహర్షిణి డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ గోరంట్ల రవికుమార్ హనుమాన్ ఫిల్లింగ్‌స్టేషనులో నిర్వహించు (ఐవోసి) పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. 11కి ఒంగోలు కొత్త కూరగాయల మార్కెట్ దగ్గర షాదీ ఖానాలో జరుగు ఏ.పి టూవీలర్ మెకానిక్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో

మిగతా 6లో...

# ప్రజల అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**గడువులోపు సమస్యలను పరిష్కరించాలి**

**'మీకోసం'లో జేసి ఆర్. గోపాల కృష్ణ అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: 'మీ కోసం'లో వచ్చే ఆర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన

మిగతా 6లో...



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# బాపట్ల డివిజన్ పోటీలకు 96 మంది ఎంపిక

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల లో సోమవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్,కబడ్డీ లలో బాల బాలికలకు అండర్ 14 మరియు అండర్ 17 క్యాటగిరిలలో ఆటలు పోటీలు జరిగాయి.దీనికి ముఖ్య అతిథులుగా భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మొహిసిన తాజ్,సి హెచ్ ఓ మంగరాజు,ఏఎస్ఐ రామకృష్ణ,హెడ్ కానిస్టేబుల్ సైతం నాగరాజు విచ్చేసి క్రీడలను ప్రారంభించారు. పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వరరావు నేతృత్వంలో మండల కోఆర్డినేటర్ చేబ్రోలు శ్రీనివాసరావు,గేమ్స్ టీచర్స్ మహమ్మద్ అనూల్ హక్,సూరేపల్లి నాగేశ్వరరావు,





శ్రీనివాసరెడ్డి,పడమటిబాబు, హరిప్రసాద్,వీర్ల శ్రీనివాసరావు,పద్మ,లక్ష్మిల ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి.ఈ పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.96 మంది బాపట్ల డివిజన్ కు సెలెక్ట్ చేయబడ్డారు.పాఠశాల ఉపాధ్యాయులు కోటేశ్వరమ్మ, ఉమామహేశ్వరరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు ,లక్ష్మీపార్వతి,సత్య రత్న, మురళీధరరావు, సుబ్బారావు,పావన్ కుమార్,రమ్య పాల్గొన్నారు.మంగళవారం ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా మరియు చెస్ పోటీలు జరుగుతాయని భట్టిప్రోలు మండల కన్వీనర్ చేబ్రోలు శ్రీనివాసరావు తెలియజేశారు.




## నానో యూరియాపై రైతులకు అవగాహన

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: సాధారణ యూరియా వల్ల ఆవిరి రూపంలో నష్టం జరుగుతుందని నానో యూరియా వాడకం ద్వారా మొక్కకు 80 శాతం నుండి 90 శాతం వరకు వరి మొక్కలు ఇంకి ఎకరానికి 500 మిల్లి లీటర్ల మాత్రమే పడుతుందని ఒక లీటర్ నీటికి 2 నుండి 3 మిల్లీ లీటర్ల నానో యూరియాని పిచికారి చేస్తే మంచి దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు రైతులకు సూచించారు. ఈ మేరకు సోమవారం మండలంలోని అడవులదీవి, కూచినపూడి గ్రామాలలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ "ఆత్మ" (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) వారి సౌజన్యంతో రేపల్లె బ్లాక్ లో నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామ ఉద్యాన సహాయకులు ఎస్. అశోక్ కుమార్ మాట్లాడుతూ కూరగాయలు పండించు కునే రైతులకు రాష్ట్ర కృషి వికాస్ యోజనం కింద 50శాతం రాయితీపై లక్ష రూపాయల వరకు ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందన్నారు. అంతేకాక జామ, బొప్పాయి, దొండకాయలు, వంటి అనేక రకాల కూరగాయలు పండించే రైతులకు శాశ్వత పందిళ్ల కొరకు సబ్సిడీపై రుణాలు అందిస్తున్నదన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూచినపూడి వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్‌రావు (డివిఆర్), టిడిపి సీనియర్ నాయకులు నల్లపాటి ఎల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కేసన ఎల్లారయ్యా, డైరెక్టర్లు, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## యూరియా పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశాం: ఏఓ

నగరం, మేజర్‌న్యూస్: రైతులకు అవసరమైన యూరియా పంపిణీ చేసేందుకు రైతు సేవా కేంద్రాలు, పిఏసిఎస్‌ల ద్వారా అన్ని ఏర్పాట్లు చేశామని, దీనిపై ఆయా గ్రామాల్లోని రైతులకు అవగాహన కల్పిస్తున్నామని మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. సోమవారం మండల పరిధిలోని సిరిపూడి రైతు సేవ కేంద్రం వద్ద గుంటూరు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ), వ్యవసాయ శాఖ సంయుక్తంగా నానో యూరియాపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఓ రమేష్‌బాబు మాట్లాడుతూ సిరిపూడి రైతు సేవా కేంద్రానికి 20 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఎకరాకు నానో యూరియా 500 ఎంఎల్ బాటిల్ సరిపోతుందని, 80% నత్రజని పంటకు అందుతుంద న్నారు. పంటపై 8-10 రోజుల వరకు దీని ప్రభావం ఉంటుందని, పంటపై నేరుగా పిచికారి చేస్తున్నందున పంట మూలాలకు సులభంగా చేరుతుంద న్నారు. యూరియా గుళికల రూపంలోనూ, నానో యూరియా ద్రవ రూపంలోను ఉంటుందని, ఒక్క నానో యూరియా 500 ఎంఎల్ బాటిల్ ఒక యూరియా బస్తాకి సమానమని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మన గ్రోమోర్ మేనేజరు ఎస్. కిషోర్, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## సచివాలయం ఉద్యోగుల పనిభారాన్ని తగ్గించాలి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బ్రహ్మ చంద్రశేఖర్ కు పనిభారం తగ్గించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంది మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రతి సర్వేలు, సంక్షేమ పథకాలు అందించే సేవలు సచివాలయ సిబ్బంది పై పని భారం పెంచుతున్నాయని దీని వల్ల అధికారులు ఒత్తిడి గురి అయ్యి అనారోగ్య బారిన పడుతున్నామని పని భారాన్ని తగ్గించాలని, వేతనం రావాల్సిన ఇంక్రిమెంట్స్ఇంచాలని, ప్రమోషన్స్ కూడా కల్పించాలని వినతిపత్రం పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండలంలోని సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చెంచు గిరిజనులకు ఆధార్ క్యాంప్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజా బాబు, ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ కె వెంకట శివ ప్రసాద్ ఆదేశాల మేరకు పుల్లలచెరువు తహశీల్దార్ కె వెంకటేశ్వరరావు, ఎంపీడీవో యం. మరియదాసు సహకారంతో పుల్లలచెరువు మండలం గారపెంట చెంచు గిరిజన వాస స్థలాల్లో ఆధార్ నమోదు, సవరణల కోసం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. అసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ సహకా రంతో సెప్టెంబర్ 15న సోమవారం గారపెంట గ్రామంలో ఈ శిబిరం జరిగింది. ఈ సంద ర్భంగా చెంచు గిరిజన కుటుంబాల వారికి ఆధార్ ఇవ్వడమే లక్ష్యంగా అధికారులు పెట్టుకు న్నారని వివరించారు. గిరిజనులకు ఆధార్ కార్డు ఉంటే ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్య క్రమాల లబ్ది పొందడం సులభమని తెలిపారు. అసిస్ట్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ 'గిరిజన నివాస స్థలాల్లో ఇలాంటి ప్రత్యేక శిబిరాలు మరిన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ క్యాంప్‌లో కొత్తగా 34 మంది, సవరణలు 9మంది ఆధార్ నమోదు చేసుకుని సద్విని యోగం చేసుకున్నారని వారు తెలిపారు. ఆధార్ కార్డ్ లేని ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు అం దజేస్తాం" అని అన్నారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ తాటి లక్ష్మీదేవి, అసిస్ట్ సంస్థ పుల్లల చెరువు ఫీల్డ్ కోఆర్డినేటర్ యన్.హనుమంత రావు, ఎర్రగొండపాలెం ఫీల్డ్ కోఆర్డినేటర్ దారా వెంకట్రావు, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ యన్.రాజ్య లక్ష్మి, కె.సామ్యూల్, పి.పోలయ్య, బి.కామ్లు నాయక్, వెంకటేశం, బాల లక్ష్మీబాయి, లక్ష్మీబాయి, వీ.టీ.డీ.ఏ సభ్యులు, పొదుపు గ్రూప్ మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది. గారపెంట గ్రామంలో ప్రత్యేక ఆధార్ క్యాంప్ ఏర్పాటుచేసినందుకు ఐటిడిఎ శ్రీశైలం వారికిచెంచు గిరిజనులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు.

## పిఎం ఆవాస యోజన పథకంపై అవగాహన కల్పించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రధాన మంత్రి అవాస యోజన పథకం - 2.0 అంగీకార్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని మునిసిపల్ కమిషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పురపాలక సంఘం కార్యాలయంలో అంగీకార్ -2025 బ్రోచర్ పంప్లెట్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి ఒక్కరికి గృహ నిర్మాణం కల్పించాలనే అంగీకార్ పథకం లక్ష్యమన్నారు. అంగీకార్ - 2025 ప్రచారం ద్వారా పి.ఎం. ఏ.వై - అర్బన్ 2.0 పథకం ప్రయోజనాలను గురించి తెలియ చేయాల న్నారు.ప్రధాన మంత్రి సూర్య ఘర్ గురించి సదస్సులు, మేళాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సోలార్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లు అదా చేసుకునేలా చూడాలని తెలిపారు. ఈ పథకం గురించి పట్టణంలో ప్రతి ఒక్కరికి తెలియచేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పా టు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ సువర్ణ కుమార్, హౌసింగ్ ఏఈ అశోక్, సి.ఎల్.టీ.సి షేక్ అర్షద్, ప్లానింగ్ సెక్రటరీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జార్జి కళాశాలలో ఇంజనీర్ల దినోత్సవం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164వ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. కళాశాల విశ్వేశ్వరయ్య భవన్ ప్రాంగణంలో గల విశ్వేశ్వరయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించు కుంటూ 58వ ఇంజనీర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సంవత్సరం డీప్‌టెక్ అండ్ ఇంజనీరింగ్ ఎక్సలెన్స్ డ్రైవింగ్ ఇండి యాస్ టెక్ యెడ్ అనే థీమ్‌తో ఇంజనీర్స్ డేని నిర్వహి ంచుకో వడం జరిగింది. ఈ సందర్భంగా కళా శాల టెక్నికల్ అడ్వైసర్ మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ విద్యార్థినీ విద్యార్థుల కు ఇంజినీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపా ల్ డాక్టర్ రాజబాబు, ఈశ్వర్ రావు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతులకు యూరియా పంపిణీ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని కూచినపూడి వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా వచ్చిన 19.8 మెట్రిక్ టన్నుల యూరియాను సోమవారం వ్యవసాయపరపతి సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్‌రావు (డివిఆర్) రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో యూరియాపై చిన్న చిన్న సమస్యలు తలెత్తినప్పటికీ ఇప్పుడు మాత్రం రైతుల కొరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ వారి సోదరులు శివప్రసాద్ చొరవతో రైతుల కొరకు యూరియా సమృద్ధిగా ఉందని రైతులు ఎంత మేరకు కావాల్సి ఉందో అంత మేరకే తీసుకువెళ్లాలన్నారు. అలాగే అడవులదీవి గ్రామంలో రైతు సేవా కేంద్రం ద్వారా వచ్చిన 19.8 మెట్రిక్ టన్నుల యూరియాను టిడిపి నాయకుల ఆధ్వర్యంలో రైతులు అందజేసిన మండల వ్యవసాయ అధికారి సిహెచ్. విజయరాజు కార్యక్రమాలలో టిడిపి నాయకులు నల్లపాటి ఎల్లయ్య, కేశన ఎల్లారయ్యా, డైరెక్టర్లు, సొంతి శ్రీనివాస రావు, ఎంపీటీసీ రాజేష్ ఖన్నా, కూచిపూడి మోహన్ రావు, మొర్ల రాంప్రసాద్, వ్యవసాయ సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: యాక్షన్ టవర్స్ హైదరాబాద్ వలి సేవలు అభినందనీయమని గ్రామ సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష అన్నారు. కర్లపాలెం ఎంపిరాజుపాలెం మండల పరిషత్ ఉర్దూ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ ,పెన్నులు ,పెన్సిల్స్ అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ ,మాజీ ఎంపీటీసీ షేక్ బాజి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.రామారావు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, షేక్ మస్తాన్,పఠాన్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్మార్ట్ రైస్‌కార్డులు పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం రేషన్ షాపు నెం.1 వద్ద స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేస్తామని స్థానిక మండల తహశీల్దారు జి. నాంచారయ్య అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రైస్‌కార్డుల పంపిణీలో తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్ పాల్గొంటారని, నగరంలోని అందరు రైస్ కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసికోవాలని ఆయన సూచించారు.

# 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన-2' అవగాహన పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన-2' పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన 'అవగాహన -2025' పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ సోమవారం గ్రీవెన్స్ హాలులో ఆవిష్కరించారు. ఈ పథకం కింద అర్హులైన వారు పొందేందుకు అవకాశం ఉన్న ప్రయోజనాల వివరాలను వారికి తెలియజేయడమే లక్ష్యంగా ఈ పోస్టర్లను రూపొందించినట్లు ఆయన చెప్పారు. ఇప్పటికే లబ్ధి పొందిన వారిని కూడా ఈ ప్రచార కార్యక్రమంలో భాగస్వాములను చేయనున్నట్లు ఆయన వివరించారు. అర్హులందరూ ఈ పథకం క్రింద ప్రయోజనాన్ని పొందేలా చూడాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ చెప్పారు. ఇప్పటికే వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయటం, లబ్ధిదారుల కోసం ప్రత్యేకంగా రుణ మేళాలు నిర్వహించటం, పి.ఎం.సూర్యఘర్ - దాని ప్రయోజనాలు కూడా దక్కేలా చూడటం, కొత్తగా నిర్మించిన ఇళ్లలోకి గృహప్రవేశాలు జరిగేలా పర్యవేక్షించడం కోసం ఈ పోస్టర్లను రూపొందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ బి.చిన ఓబులేసు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, టిట్కో డి.ఈ.ఈ వీరబ్రహ్మాచారి, సిఎల్‌టిసి ఆనంద్, ఏఈఈ మల్లికార్జునరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విత్తన బంతులు తయారీ పై అవగాహన



పంగులూరు, మేజర్‌న్యూస్: విత్తనబంతులు ద్వారా చెట్లను సులభంగా పెంచవచ్చని రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో సోమవారం పంగులూరు, కొండ మంజులూరు హైస్కూలులోని విద్యార్థులకు విత్తనబంతులు తయారు చేయు విధానాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు వీరనారాయణ మాట్లాడుతూ ఎర్ర మట్టిలో కంపోస్ట్ ఎరువులు కలిపి వాటిని బంతులుగా తయారు చేసి అందులో ఒక విత్తనం వేసి రోడ్ల వెంట, చెట్లు లేని ప్రాంతాల్లో వేస్తే అవి సులభంగా మొలకలు వచ్చి చెట్లుగా మారే అవకాశం ఉందన్నారు. కాలాల పాటు ఈ భూమి మీద జీవించాలంటే పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని అన్నారు.విద్యార్థులు విత్తన బంతులను తయారుచేసి రోడ్ల వెంట, ఖాళీ ప్రదేశాల్లో వేయమని చెప్పినట్లు డాక్టర్ వీరనారాయణ తెలిపారు. అనంతరం కొండ మంజులూరు హైస్కూలు విద్యార్థుల కోసం దేశాలు, ఖండాలు, ప్రపంచం వంటివాటి పటాలతో పాటు భౌగోళిక శాస్త్రాన్ని సులభంగా అర్థం చేసుకోవడానికి అవసరమైన పుస్తకాన్ని రోటరీ అధ్యక్షులు వీరనారాయణ పాఠశాల హెచ్ఎం అనితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పంగులూరు ట్రెజరర్ కాలి షావలి, రిటైర్డ్ లెక్చరర్, రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట సభ్యులు డి.లక్ష్మీనారాయణ, కొండ మంజులూరు హెచ్ఎం ఐ.అనిత, పంగులూరు హైస్కూల్ ఇన్చార్జి హెచ్ఎం రావి శ్రీనివాసరావు, ఎన్ఎస్ టీచర్ మేరీ శ్యామల, పిఎస్ టీచర్ శ్రీనివాస్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో "మై టీడీపీ యాప్ పై" అవగాహన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయము వద్ద పట్టణ పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య ఆధ్వర్యంలో సోమవారం "మై టీడీపీ యాప్" నమోదు గురించి కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తల కోసం గతంలో పలు యాప్‌లు ఉన్నాయని, ప్రస్తుతం వాటన్నిటినీ తొలగించి "మై టీడీపీ యాప్"ను రూపొందించారని తెలిపారు. దీని ద్వారా కార్యకర్తలు తమ అమూల్యమైన ఆలోచనలను తెలియజేయవచ్చన్నారు. ఈ యాప్ ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం, ప్రజా సమస్యలను తెలియజేయడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ యాప్ ను తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు అందరూ పార్టీ ఆఫీస్ వద్ద బ్యానర్ లో స్కానర్ తో మొబైల్ లో ఇన్స్టాల్ చేసుకోవాలని తెలిపారు.. ఈ యాప్ ద్వారా పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజలకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నం ప్రసాద్, టౌన్ పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య,క్లస్టర్ ఇంచార్జి కాట్రగడ్డ రమణయ్య,సొసైటీ చైర్మన్ పునాటి వెంకట్రావు,సెక్రటరీ శేషయ్య,యూనిట్ ఇంచార్జులు గొల్లపూడి సుబ్బారావు,యడ్లపల్లి రాంబ్రహ్మం, రావిపాటి రాంబాబు, కందిమల్ల గంగారావు, గొల్లపూడి కోటి, మూలే పాపిరెడ్డి,గోరంట్ల రామకృష్ణ, దాసరి సురేష్, యడ్లపల్లి పిచ్చయ్య, జూటూరి వెంకట్రావు, కంకణంపాటి బుజ్జి, జాకీర్, యడ్లపల్లి సురేష్, కోటి, ఫణి, ఉన్నం మురళి, పల్లపాటి చంద్రయ్య, నర్రా నాగరాజు, కట్ల రమణయ్య,బిక్షాలు, జాషువ, దనెకుల నాగయ్య, పొరెళ్ల హనుమంతరావు, సుబ్బారావు, ఉడత శ్రీకాంత్, తదితరులు పార్టీ అనుబంధ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మద్దులూరు, మాచవరం, ఏండ్లూరు, రుద్రవరం గ్రామాల్లో సోమవారం ప్రారంభమైన ప్రత్యేక కార్యక్రమం ద్వారా 525 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసినట్లు సంతమాగులూరు,పేర్లమిట్ట పశు వైద్యాధికారులు కె.అనురాధ, పి.చిరంజీవిలు తెలిపారు. ఆయా సచివాలయాల పశు వైద్య సిబ్బంది ఆయా గ్రామాల్లో పశుపోషకుల గృహాలు, షెడ్డుల వద్ద ఇంటింటా పర్యటించి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్టు వారు పేర్కొన్నారు. వైరస్ వల్ల పశువులకు ఈ వ్యాధి చోటు చేసుకుంటుందని తద్వారా మేత తక్కువగా తినడం, పాల దిగుబడి తగ్గింపు, జ్వరము తదితర లక్షణాలు అధికంగా ఉంటాయని పశు వైద్యాధికారులు అనురాధ, చిరంజీవిలు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను పశు పోషకులు సద్వినియోగపరుచుకోవాలని వారు కోరారు.

## పొదుపు మహిళకు ఎగ్ మార్ట్ వాహనం అందజేత



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళలకు ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా డ్వాక్రా మహిళలకు ఆర్థిక చేయూతను అందించేందుకు రూ.50వేలు విలువైన ఎగ్‌కార్ట్‌లను డ్వాక్రా మహిళలకు ఉచితంగా అందించనుందని మండల తెదేపా అధ్యక్షుడు పోద వీరయ్య తెలిపారు. సోమవారం మండలంలో వెలుగు డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఏపిఎమ్ జి.సుబ్బారావు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు పోద వీరయ్య చేతుల మీదుగా రూ.50వేలు విలువ చేసే ఎగ్ కార్ట్ వాహనాన్ని ప్రారంభించి చిన్నగంజాంకు చెందిన శ్రీరామ గ్రూపులోని గుండూరి స్వజనకు అందించారు. ఈ సందర్భంగా ఏబీఎన్ సుబ్బారావు మాట్లాడుతూ కోడిగుడ్ల వినియోగాన్ని పెంచడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంతో పాటు డ్వాక్రా మహిళలకు ఆర్థిక చేయూతను అందించేందుకు ఈ పథకం ప్రభుత్వం రూపొందించిన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయిని ఆత్మరావు, నరహరి శ్రీనివాసరావు, సందు శీను, పి.శ్రీనివాసరావు, నరసింహారావు, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## కోటపాడు హైస్కూల్లో మండల స్థాయిలో శతక పద్య పోటీలు

పంగులూరు, మేజర్ న్యూస్: పంగులూరు మండలంలోని కోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 18వ తేదీ మధ్యాహ్నం మండల స్థాయి లో శతక పద్య పోటీలు జరుగుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లమూడి వేణుబాబు సోమవారం తెలిపారు. గుర్రం వెంకటేశ్వర్లు తండ్రి రామలింగం స్మారకార్థం ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీలకు ప్రతి పాఠశాల నుండి ఒక్కో విభాగంలో ఒక విద్యార్థికి అవకాశం ఉంటుందని, నాలుగు ,ఐదు తరగతులకు ఆరు, ఏడు తరగతులకు వేమన శతకం. 8, 9 తరగతులకు సుమతి శతకంకు సంబంధించి ఈ పోటీలు జరుగుతాయని వేణు బాబు తెలిపారు.



## అక్షర ఆంధ్రతో నూరు శాతం అక్షరాస్యత

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అక్షర ఆంధ్ర కార్యక్రమంతో రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని మండల ఏపిఎమ్ హనుమంతరావు, వయోజన విద్య పర్యవేక్షకులు చౌడిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఈదర, నాయుడుపాలెం, ఉల్లగల్లు, కెల్లంపల్లి, పులిపాడు, పసుపుగల్లు గ్రామాల్లో ఎంపిక చేయబడిన వాలంటీర్ టీచర్లు, వివోలకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. మండలంలో రెండో విడతలో మొత్తం 4,075మందిని అక్షరాస్యులుగా మార్చే లక్ష్యంతో కార్యక్రమం రూపొందించారు. స్వచ్ఛంద ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతగా తీసుకుని పనిచేయాలని కోరారు.

## 17న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ఖాజీపాలెం కెవిఆర్, ఎంకెఆర్ కాలేజ్ ఆవరణలో సెప్టెంబర్ 17న బాపట్ల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపి కలు నిర్వహిస్తున్నట్లు బాపట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భోగిరెడ్డి స్వామిరెడ్డి మరియు సెక్రటరీ ఎమ్. వెంకట్ రెడ్డి ఓ ప్రకటనలో తెలి పారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎంపికలు అండర్ 14,16,18,20 విభాగంల్లో బాలబాలికలకు నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ ఎంపికలు జిల్లాలోని అథ్లెట్లకు ఓ గొప్ప అవకాశం అని బాలబాలికలకు వినియోగించుకోవాలన్నారు. పోటీల్లో పాల్గొను బాలబాలికలు 17వతేది ఉదయం 8 గంటల లోపు హాజరు కావాలని సూచించారు. మరింత సమాచారానికి ఈ నెంబర్ లకు 8247318995, 9542354041, 7416825797 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.


# పురపాలక సంఘము - చీరాల

## సవరణ నోటీసు

ఇ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు నెం.3/2025-26/జెటిబి తేది. 11.09.2025
పనుల సంఖ్య 71 విలువ రూ.400.71 లక్షలు


1. ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ లో బిడ్ డాక్యుమెంట్లు లభ్యత ది.17-09-2025 ఉదయం గం॥ 10.30 నుండి 03-10-2025 ఉదయం గం॥ 11.00 వరకు
2. బిడ్ డాక్యుమెంట్లు స్వీకరించు ఆఖరి తేది 03-10-2025 సాయంత్రం గం॥ 4.00 వరకు మరియు తెరచు తేది. 03-10-2025 సాయంత్రం గం॥ 4.30కు

కమీషనరు, చీరాల మునిసిపాలిటి, చీరాల ఫోన్ నెంబరు: 9849906605
తదుపరి వివరములు కొరకు www.apeprocuremen.gov.in నుండి పొందగలరు.

సం//కమీషనరు,
చీరాల పురపాలక సంఘము.

# అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి: ఎమ్మెల్యే

కొమరోలు, మేజర్‌న్యూస్: గ్రామాల అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం కొమరోలు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య అధ్యక్షత వహించారు. అనంతరం ఆమె స్థానికంగా మండలంలో నెలకొన్న సమస్యలు కావలసిన పనుల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు శాఖల వారీగా మండల అధికారులను సమీక్షిస్తూ ఎమ్మెల్యే,





ఎంపీపీ దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రధానంగా మండలంలో వర్షపాతం తక్కువగా ఉండటం చెరువలకు ఎటువంటి నీరు అందకపోవటంతో భూగర్భ జలాలు తగ్గిపోయాయని నీటి సమస్య నెలకొని ఉన్నందున ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిసి గ్రామాలలో ఎక్కడెక్కడ అయితే నీటి సమస్యలు ఉన్నాయో వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంజూరల కొరకు అవసరమైన ప్రతిపాదనలు ఏర్పాటు చేసి ప్రతి పంచాయతీ నుండి తీర్మానాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఒకవేళ పంచాయతీలో అభివృద్ధికి పనులను, సమస్యలను పరిష్కరించడానికి ఆటంకం కలిగించి తీర్మానాలు ఇవ్వనట్లయితే, అధికారులుగా మీరు చేయాల్సిన పని మీరు చేసినట్లయితే కలెక్టర్ వద్ద వాటిని పరిష్కరించే దానికి నేరుగా కలెక్టర్ ద్వారానే ఆ పనులను తీర్మానాలను పొందడానికి తన ప్రయత్నం తాను చేస్తానని దీనిని తప్పక గుర్తుంచుకొని ముందుకు తీసుకుపోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గ్రామ పంచాయతీల అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని, గ్రామాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకారం అందించాల్సిందేనన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం చేయటంలో అలసత్వం తగదని, ప్రజలకు సేవ చేయటం అధికారుల బాధ్యత అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి జలజీవన్ మిషన్ ద్వారా సురక్షిత త్రాగునీటిని అందించాలనే లక్ష్యంతో పాలన కొనసాగిస్తున్నామన్నారు. అన్నీ వర్గాల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి, ఎంపిటీసీలు, సర్పంచులు,మండలంలోని అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## అమ్మలగన్నయమ్మ దుర్గమ్మ నవరాత్రుల విశిష్టత!!

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దేవీ నవరాత్రులు అనేవి దుర్గాదేవిని, తొమ్మిది రోజుల పాటు పూజించే హిందూ పండుగ.నవరాత్రి అంటే సంస్కృతంలో తొమ్మిది రాత్రులు అని అర్థం.ఈ పండుగ చెడుపై మంచి విజయాన్ని సూచిస్తుంది.ఇక్కడ దుర్గాదేవి మహిషాసురుడిని సంహరించిన రోజున జరుపు కుంటారు. హిందువులు నవరాత్రిలో అమ్మవారికి తొమ్మిది వేర్వేరు రూపాలలో పూజలు చేస్తారు. ఆశ్వీజ మాసంలో ప్రారంభమయ్యే ఈ పండుగను శరన్నవరాత్రులు అని కూడా అంటారు.ఇది దైవిక స్త్రీ తత్వాన్ని వేడుకగా జరుపుకునే పండుగ.రాక్షసుడు మహిషా సురుడిపై దుర్గాదేవి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారు.ఆశ్వీజ మాసంలో వర్షాలు ముగిసి శరత్ ఋతువు ప్రారంభం అవుతుంది.ఈ సమయంలో వాతావరణంలో కలిగే మార్పులు వ్యాధులకు దారితీస్తాయి.కాబట్టి ఈ సమయంలో దైవిక స్త్రీని పూజించడం వల్ల రక్షణ లభిస్తుందని నమ్ముతారు.దేవీ నవరాత్రులలో,అమ్మవారిని తొమ్మిది రూపాల లో(నవదుర్గలు) పూజిస్తారు.ఈ పండుగను శరన్న వరాత్రులు అని కూడా అంటారు,ఎందుకంటే ఇది శరత్ ఋతువులో ప్రారంభమవుతుంది. నవరాత్రుల తర్వాత వచ్చే పదవ రోజును విజయదశమి లేదా దసరా అని జరుపుకుం టారు.నవరాత్రుల సమయంలో పూజించే తొమ్మిది రూపాలు,శైలపుత్రి,బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ,స్కందమాత,కాత్యాయని,కాళరాత్రి,మపగౌరి సిద్ధిదాత్రి అను పేర్లతో అమ్మవారు పూజలు అందుకు ంటారు. కొసమెరుపు ఏమి టంటే అక్టోబర్ 2(విజయ దశమి రోజు)గాంధీ జయంతి కావడం విశేషం.



# ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతాం: ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: చట్టపరిధిలో ప్రతి అర్జీని విచారించి పరిష్కారం చూపుతామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అర్జీ దారులకు భరోసా కల్పించారు. బాపట్ల జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి.ఉమామహేశ్వర్ సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం ద్వారా తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. భర్త/అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు తదితర పలు సమస్యలతో 54 మంది అర్జీదారులు పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమానికి విచ్చేశారు. ఎస్పీ వారితో ముఖాముఖీ మాట్లాడి, వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అర్జీలను విచారించి చట్ట పరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసానిచ్చారు. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా చట్టపరంగా



విచారించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని అధికారులను హెచ్చరించారు. అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి.సి.ఎస్. డి.ఎస్.పి పి.జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్. సెల్ ఎస్ఐ. ఏ.నాగేశ్వరరావు, తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## స్మార్ట్ కార్డులతో రేషన్ సరఫరా

బాపట్ల, మేజర్‌న్యూస్: రైస్ స్మార్ట్ కార్డులతో రేషన్ సరఫరాలో పారాదర్శకత సాధ్యపడుతుందని శాసనస భ్యులు వేగేసెన నరేంద్ర వర్మ అన్నారు. పట్టణంలోని 11వ వార్డు దేవుని మాన్యం వద్ద సోమవారం రాత్రి కొత్త రైస్ స్మార్ట్ కార్డులను శాసనసభ్యులు వేగేసెన నరేంద్ర వర్మ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణి చేశారు. రేషన్ సర ఫరాలో పారదర్శకతను నింపేందుకు కూటమి ప్రభుత్వం అదునాతన తీసుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారిణి శ్రీమతి గ్లోరియా, మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ్ రెడ్డి, తహసీల్దార్ షేక్ సలీమా గ్రామస్తులు పాల్గొన్నారు.

## యోగా టీచర్ నారాయణరెడ్డికి జాతీయ సేవా రత్న అవార్డ్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: విజయవాడలోని అక్కినేని నాగేశ్వరరావు ఆడిటోరియంలో జరిగిన మదర్ సర్వీస్ సొసైటీ మూడవ వార్షికోత్సవం సందర్భంగా వేరు వేరు రాష్ట్రాలలో స్వచ్ఛందంగా సేవ చేస్తున్నటువంటి వారికి అవార్డ్స్ అందించడం జరిగింది. ఈ అవార్డ్స్ ఫంక్షన్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులకు జాతీయ సేవా రత్న అవార్డ్ సినిమా హీరోయిన్ కుమారి రజిత షాండే మల్లాడి ప్రసాద్ చేతుల మీదుగా అందించారు. అనంతరం సంస్థ వ్యవస్థాపకులు మల్లాడి ప్రసాద్ మాట్లాడుతూ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు స్వచ్ఛందంగా అనాధ శవాలకి అంత్యక్రియలు నిర్వహించటం మిగులు భోజనాలు పంపిణీ చేయడం ఆధ్యాత్మికంగా యోగా క్లాసులు చేపిస్తూ ప్రపంచ ఆధ్యాత్మిక గురువులు రవిశంకర్ గురూజీ దగ్గర శిష్యులుగా ఉండటం ఇంకా పలు రకాల సేవలు చేస్తున్నందుకు ఈ అవార్డ్ అందించినందుకు నాకు మా సంస్థ సభ్యులకు చాలా ఆనం దంగా ఉందని ఎం.ప్రసాద్ నారాయణరెడ్డిని కొనియా డా



రు. అవార్డ్ అందుకున్న నారాయణరెడ్డి మాట్లాడుతూ సంస్థ వ్యవస్థాపకులు మల్లాడి ప్రసాద్‌కు నేను చేస్తున్న సేవలను గుర్తించి జాతీయ సేవా రత్న అవార్డ్ అందించి నందుకు ఆయనకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ గిద్దలూరు బద్వేల్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమ ం లో ఆకృతి ఎస్ఎస్ చైర్మన్ కటారు రమాదేవి, భారతీయ జనతా పార్టీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు సుశీల రెడ్డి దాదా పు 150కి పైగా ఎన్జీవో సంస్థల యజమానులు పాల్గొన్నారు.

## విశాఖలో ఫార్మా రంగ స్టేక్‌హోల్డర్స్ సమావేశం

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఫార్మా రంగ అభివృద్ధి, భవిష్యత్ అవకాశాలపై ఆదివారం సాయంత్రం హోటల్ దేవి గ్రాండ్ ఇన్‌లో జరిగిన స్టేక్‌హోల్డర్స్ సమావేశానికి కేంద్ర మంత్రి జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత చర్చలు జరిపారు. ఈ కార్యక్రమానికి ఎస్ఆర్‌సి లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కూడా పాల్గొని మంత్రికి పలు అంశాలపై విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను ఫార్మా రంగంలో జాతీయ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కేంద్రం నుంచి మరింత సహకారం అవసరమని కోరారు. ప్రస్తుతం దేశంలో మెడికల్ డివైసెస్ మార్కెట్ సుమారు 12 బిలియన్ డాలర్ల విలువ కలిగి ఉండగా, 2030 నాటికి అది 50 బిలియన్ డాలర్లకు పైగా పెరుగుతుందని అంచనా వేయబడిందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ, అనకాపల్లి, కాకినాడ ప్రాంతాలు మెడికల్ డివైసెస్



తయారీకి అనువైన క్లస్టర్లుగా అభివృద్ధి చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. ఔషధాల తయారీలో భారత్ ప్రపంచానికి 'ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్'గా నిలిచిందని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర భారీ పరిశ్రమల మంత్రి టీజీ భరత్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు సిఎం.రమేష్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణానికి కృషిచేసిన విశ్వేశ్వరయ్య: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: తన ప్రతిభాతో నవభారత నిర్మాణానికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య విశేష కృషి చేశారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ కొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దేశం గర్వించదగ్గ ఇంజనీరింగ్ నిపుణులు, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు ను డాక్టర్ లక్ష్మి అర్పించారు . ఇంజనీరింగ్ రంగంలో ఆయన సేవలు నిరుపమానం. దేశ భవిష్యత్ జలాశయాలే అని నమ్మి తాగు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించారు. తన ప్రతిభతో నవ భారత నిర్మాణానికి కృషిచే శారని,ఇంజనీర్లకు మార్గదర్శి మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

# పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందుల



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని జగన్నాథపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సామాజిక కార్యకర్త కశ్శెట్టి జగన్ బాబు ప్రత్యేక పుస్తకాన్ని రూపొందించి దానిని 1500 పుస్తకాలు దాతల సహకారంతో ప్రింటింగ్ వేయించి ముందుగా మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించి తరువాత తర్లుపాడు, మార్కాపురం మండలంలో ఉన్న 1500 మంది విద్యార్థులకు ఉచితంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచితంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం. అంతేకాకుండా చాలా ఓపికతో అన్నిటిని క్రమ పద్ధతిలో ఒక పుస్తకంలో చేర్చి విద్యార్థులకు అనుకూలమైన విధంగా తయారు చేయడం గొప్ప విషయమని జగన్ బాబును అభినందించారు. తెలుగు చదవడం, రాయడంలో వెనకబడిన విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అలాగే దాతలు అయినటువంటి పెరుమాళ్ళ బాల మోహన్‌రావు, అన్నా రాము, ఆవుల వెంకటేశ్వర్లు, గాయం శ్రీనివాసరెడ్డి, కశ్శెట్టి బాలవెంకటసత్యనారాయణ, చేతుల శ్రీనివాసులు, సొల్లేటి శ్రీధర్, కే.స్వాతి, కొడాలి హరీష్, పేర్ల సురేష్, యక్కలి బాలు, కొలిపాకుల వెంకటేశ్వర్లు, రాచమడుగు వెలుగొండ స్వామి, పినాకపాణి, అందరిని ఈ సందర్భంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా తర్లపాడు మండలంలో విద్యార్థులు పుస్తకాల పంపిణీలో భాగంగా ముందుగా మండల విద్యాశాఖ అధికారి దేవరకొండ సుజాత చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ చేయడం జరిగింది. అలాగే మార్కాపురం మండలం ఎంఈఓలు రాందాస్ నాయక్, శర్వాణి చేతుల మీదుగా పుస్తకావిష్కరణ చేయడం జరిగింది.



## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు విద్యార్థులు ఎంపిక

వేటపాలెం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఒంగోలు నందలి ఏజీఎం జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఆర్చరీ పోటీల నందు వేటపాలెం ఆరిజోన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు కే. జాన్ వెస్లీ, ఆర్.నవదీప్‌లు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ క్రీడలకు ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రెటరీ పివిఎల్ రాజు, ఆర్చరీ జిల్లా అకాడమీ సెక్రెటరీ చెక్క శ్రీను, బి.రాంబాబు, ఎం.జయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగాయి. విద్యార్థుల విజయకేతనంతో హరిజన్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఆనందానికి అవధులు లేవు. ఈ కార్యక్రమంలో ఏబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి మాట్లాడుతూ, విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని వెలికితీయడంలో హరిజన్ పబ్లిక్ స్కూల్ ప్రథమ భూమిక పోషించిందని కొనియాడుతూ, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. తదుపరి ఆరిజోన్ పబ్లిక్ స్కూల్ సెక్రెటరీ పొగడదండ రవికుమార్, డా.కుమారి హరిణి ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# ఉద్యోగాల కల్పనతో నిరుద్యోగ యువతకు ఊపిరి: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: మెగా డీఎస్సీ తుది జాబితా విడుదల అయిన సందర్భంగా దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీని పూర్తిచేసిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, ఐటీ విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ బాబు కి నిరుద్యోగ యువతకు ఊపిరి పోసినందుకు సోమవారం ఒక ప్రకటనలో ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నేడు తుది జాబితాను మంత్రి నారా లోకేష్ బాబు ప్రకటించారు ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే సచివాలయంలో మెగా డీఎస్సీ ఫైల్ పై మొదటి సంతకం చేసి ఇచ్చిన హామీని నెరవేర్చుకున్న మన మంచి ప్రభుత్వంగా మరోసారి నిరూపించుకున్నారని డాక్టర్ లక్ష్మి కొనియాడారు. 150 రోజుల్లో ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ అనేక ఒడుదుడుకులను అధిగమించి మెగా డీఎస్సీ 2025 పూర్తి చేసినందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఫైనల్ లిస్టు సెలక్షన్లో విజయవంతమైన అభ్యర్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మన కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏటా డీఎస్సీని నిర్వహించడం జరుగుతుందని లోకేష్ బాబు ప్రకటించడం నిరుద్యోగ యువత ఉపాధికి ఊతంగా వారికి భరోసాగా ఉందని డాక్టర్ లక్ష్మి అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా దర్శి నియోజకవర్గానికి ఉపాధ్యాయులుగా వస్తున్న వారందరికీ అపూర్వ స్వాగతం పలుకుతున్నామని డాక్టర్ లక్ష్మీ తెలిపారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు: కలెక్టర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో యూరియా కొరత లేదని.. రైతులందరికి సకాలంలో యూరియా అందజేస్తామని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. సోమవారం బాపట్ల జిల్లా లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్‌ఎస్‌కెలు, పిఎసిఎస్ 35 కేంద్రాల ద్వారా 4983 మంది రైతులకు 220 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. ఇంకా 220 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉత్తమ సేవలే ఎపిజి బ్యాంకు ధ్యేయం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఖాతాదారులకు, వినియోగదారులకు ఉత్తమ, ఉన్నత సేవలందించడమే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ధ్యేయం అని ఎపిజి బ్యాంకు డిజీఎమ్ ఎమ్.అరుణ్ కుమార్ అన్నారు. చిన్నగంజాం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ నూతన భవనంలోకి మార్చిన సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవంలో డిజీఎమ్ ఎమ్.అరుణ్ కుమార్, ఆర్ఎమ్ సయ్యద్ యూసఫ్ అలీ ముఖ్య అతిథులుగా హాజరై బ్రాంచ్‌ను ప్రారంభించారు. ముందుగా బ్రాంచ్ మేనేజర్ మధుసూదనరావు, డి.పోతురాజు, సిబ్బంది అతిథులకు పూలబొకేలతో స్వాగతం పలికారు.



ఎమ్.అరుణ్ కుమార్ నూతన భవనాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వినియోగదారుల సహకారంతోనే బ్యాంకు అభివృద్ధి చెందుతుందన్నారు. ఖాతాదారులకు ఆర్థికంగా చేయూత నివ్వడమే మన బ్యాంక్ లక్ష్యమన్నారు. బ్యాంక్ రీజనల్ మేనేజర్ సయ్యద్ యూసఫ్‌అలీ మాట్లాడుతూ వినియోగదారులు కోరిన మేరకే బ్రాంచ్‌ని నూతన భవనంలోకి మార్చామన్నారు. మండల ఖాతాదారులు బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. అర్హతున్న వారికి బ్యాంకు ద్వారా తక్కువ సమయంలోనే రుణాలను ఇస్తున్నట్టు ఆర్ఎం చెప్పారు. ఈ కార్యక్రమంలో కె.మధుసూదనరావు, డి.పోతురాజు, ఎన్.శిరిష, టి.నాగఫణింద్ర, షేక్ జాని బేగం, మురళి సింగ్, అనిల్ కుమార్, ఖాతాదారులు పాల్గొన్నారు.

## పరిష్కరించిన అర్జీకి ధ్రువీకరణ పత్రం అందజేయాలి



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్ న్యూస్: పీజీఆర్ఎస్‌లో నమోదైన అర్జీలను పరిష్కరించిన తదుపరి సంబంధిత వ్యక్తులకు ఖచ్చితంగా ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్ తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్ అధ్యక్షతన సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను విన్నవించారు. తన పరిధిలోని వాటికి ఆయన అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపగా, కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారణకు ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో మొత్తం 164 అర్జీలు నమోదయ్యాయి. పీజీఆర్ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని సూచించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 14,458 అర్జీలు నమోదు అయ్యాయన్నారు. వాటిని ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని ఆదేశించారు. లబ్ధిదారులతో మాట్లాడండి, వారి సమస్య పరిష్కారమైతే లిఖిత పూర్వకంగా తెలుగు భాషలోనే వారికి బదులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, వివిధ అధికారులు పాల్గొన్నారు.



## ఆయుష్మాన్ ఆరోగ్యం ద్వారా మెరుగైన సేవలు

**- శంకరాపురంలో పర్యటించిన వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు**

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: శంకరాపురం గ్రామమును ఆయుష్మాన్ ఆరోగ్యం వరల్డ్ బ్యాంక్ కన్సల్టెంట్లు సందర్శించారు. పిహెచ్సి మారెళ్ల పరిధిలోని శంకరాపురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు డాక్టర్ డాక్టర్ ఎం.చరిత, డాక్టర్ ఏ.భార్గవి సందర్శించి వివిధ కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామంలో ఆరోగ్య సేవలు ఎలా ఉన్నాయి అనే విషయాన్ని పరిశీలించారు. కమ్యూనిటీ హెల్త్ అధికారి శశి రికార్డులను పరిశీలించి సంతృప్తి చెందారు. అదేవిధంగా పిహెచ్సి మారెళ్ళ వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కెపి రాజు, హెల్త్ సూపర్వైజర్ ఏ అంజమ్మ ఆశలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు ఈ ఆయుష్మాన్ ఆరోగ్యం ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలియజేశారు.

## చింతలలో జ్వరాలపై అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల పీహెచ్సీ ట్రైబల్ ప్రాంతంలో జ్వరాలు వ్యాప్తిపై జిల్లా మలేరియా అధికారి నారెడ్ల మధుసూదనరావు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ యాస్మిన్‌తో కలిసి చింతల పీహెచ్సీ ఓపి వివరాలు, ల్యాబ్ టెస్టులు పరిశీలించి జ్వరాల వివరాలు తెలుసుకొని ల్యాబ్ కు వచ్చే జ్వరాలు పాసివ్, యాక్టివ్ ఏఎన్ఎంల ద్వారా ఆర్డిటి కిట్ ద్వారా నమోదైన వివరాలు ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులను అడిగి తెలుసుకుని, అనుమానితుల రక్తపూతలు బిఎస్ రక్తపూతలు ద్వారా నిర్ధారించాలని ల్యాబ్లో పరీక్షలకు తగినంత ద్రావకం ఉండాలని కోరారు. అనంతరం చింతల్ ఏపీటీడబ్ల్యూ హాస్టల్‌ను సందర్శించి పిల్లలు తినే ఆహార పదార్థాలను పరిశీలించి,వంట గదులు పరిశుభ్రంగా ఉంచాలని బాత్రూంలో పరిశీలించి నాలుగో తరగతి పిల్లలతో రైమ్స్ పలికించి దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. చిన్నారుట్ల, చెంచుగూడెంలో జ్వరాలు వివరాలు సేకరించి అనుమానితులకు రక్తపూతలు సేకరించి ఆర్డిటి ద్వారా పరీక్షలు నిర్వహించి వెంటనే రిజల్ట్ తెలియజేశారు. దశలవారీగా చిన్నారుల నుండి వట్టపల్లి నల్గొండ జిల్లాకు వలస వెళ్లి సుగంది వేరులు సేకరించి మరల ఈ ప్రాంతమునకు వచ్చుటకు ద్వారా అక్కడ ట్రైబల్ ప్రాంతంలో నివసించుట ద్వారా ఈ ప్రాంత ప్రజలు జ్వరన బారిన పడుతున్నారని ఇక్కడ జరిగిన పిడిపి యాంటీ లార్వా పనులను పరిశీలించి ఐఆర్ఎస్ ఇండోర్ రెసి డ్యూయల్ స్ప్రే పరిశీలించి ఏ సీఎం 5శాతం ,ఐఆర్ఎస్ ఇండోర్ రేసి డ్యూయల్ స్ప్రే(దోమల మందు) పిచికారిని పరిశీలించి, ప్రతి ఇంటిలో దోమల మందు పిచికారి చేయించాలలన్నారు. దోమల వలన వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ హబీబ్ ఖాన్, దోర్నాల సబ్ యూనిట్ అధికారి కే.ఇజ్రాయిల్,ఎంపీహెచ్ఎ జె.వెంకటేశ్వర రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం



మొదటి పేజీ తరువాయి

వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసి, ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన పాత, కొత్త నాయకులందరూ కలిసికట్టుగా పని చేసి, నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నాగేశ్వరరావు చేప డుతున్న అభివృద్ధి కార్యక్ర మాలను చూసి తాము టీడీ పీలో చేరుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే నాయకత్వంలో గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కూనం రాఘవ రెడ్డి, కూనం బ్రహ్మానందరెడ్డి, తాతిరెడ్డి ఆదినారాయణ, అంక మ్మరాజు శ్రీనివాసులు, సందీప్ కుమార్ రెడ్డి, బుల్లికుర వేణుగోపాల్, తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, విజయ్, జాజుల రవి, బెల్లం కృష్ణమోహన్, అమ్మనబ్రోలు రమేష్, ఒగుబోయిన యానాది, మద్దసాని మహేంద్ర, చింతల సింగయ్య, తొట్టెంపూడి మాల్యాద్రి, బడితల శివప్రసాద్, గ్రామపార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

మొదటి పేజీ తరువాయి

'ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీ కోసం' కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. మీ కోసం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రతి ఒక్క అర్జీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు చెప్పారు. వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టిపరిస్థితిల్లోనూ అర్జీలు పెండింగ్ ఉండరాదని అధికారు లకు స్పష్టం చేశారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్‌లో వచ్చిన వినతులను చూడాలని, అలాగే వచ్చిన అర్జీలకు సరైన పరిష్కారం చూపుతూ రీఓపెన్ కేసులు రాకుండా చూడాలని ఆయన దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో బి.చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కుమార్, జాన్సన్, శ్రీధర్ రెడ్డి, మాధురి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 17న ఎంపి మాగుంట ఒంగోలుకు రాక

మొదటి పేజీ తరువాయి

ముఖ్య అతిధిగా పాల్గొంటారు. మధ్యాహ్నం ఒంగోలులో యంపి కార్యా లయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. సాయంత్రం 6కి ఒంగోలులో స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. 7 గంటలకు ఒంగోలులో యంపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. 18వ తేదీన ఉదయం 8 గంటలకు ఒంగోలులో యంపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. 11న ఒంగోలులో స్థానిక కార్యక్ర మాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం ఒంగోలులో యంపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## మార్కెట్‌లోకి గ్రీవ్స్ న్యూ ఎల్ట్రా సిటీ ఆటో

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గ్రీవ్స్ కాటన్ లిమిటెడ్ ఇ-మొబిలిటీ విభాగం అయిన గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ ఆల్-న్యూ గ్రీవ్స్ ఎల్ట్రా సిటీ ఆటో మార్కెట్‌లోకి వచ్చింది. నూతనంగా ఎల్ట్రా ఆటోని ప్రకటించింది. ప్రసిద్ధ గ్రీవ్స్ ఎల్ట్రా సిటీ మెరుగైన వేరియంట్. అర్బన్ మొబిలిటీ అభివృద్ధి చెందుతున్న డిమాండ్లను తీర్చడానికి రూపొందించబడిన ఎల్ట్రా సిటీ ఎంతో సాంకేతిక పని తీరును కలిగి ఉంది. ఎల్ట్రా సిటీ ఎక్స్‌ట్రా ఒకే ఛార్జ్‌తో బెంగళూరు నుండి రాణిపేట వరకు 324 కిలోమీటర్ల ప్రయాణాన్ని పూర్తి చేయడం ద్వారా ఒక మైలురాయి ఘనతను సాధించింది. ఈ చారిత్రాత్మక పరుగు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించింది, ఇది దేశంలోనే అత్యధిక శ్రేణి ఎలక్ట్రిక్ త్రీ-వీలర్‌గా నిలిచింది. కస్టమర్‌లకు ఉత్తమ ఆపరేటింగ్ అనుభవం, ఆర్థిక వ్యవస్థను అందించడంపై మా దృష్టి ఉంది. గ్రీవ్స్ కాటన్ లిమిటెడ్ 165 సంవత్సరాల వారసత్వం, దేశవ్యాప్త సేవా నెట్‌వర్క్ మద్దతుతో, గ్రీవ్స్ ఎల్ట్రా సిటీ ఎల్ట్రా దేశవ్యాప్తంగా ఉన్న ప్రయాణీకుల 3 చక్కు ఆపరేటర్లకు నమ్మదగిన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న అధిక ఆదాయాన్నిచ్చే వాహన ఎంపికను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## యత్రీ సమేత విశ్వకర్మ మహా యజ్ఞం జయప్రదం చేయండి



పంగులూరు, మేజర్ న్యూస్: జె పంగులూరు మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న నిర్వహించనున్న శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతిని జయప్రదం చేయాలని మండల సంఘ అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రం పంగులూరులోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పి సింగారావు కు విశ్వకర్మ జయంతి ఆహ్వాన పత్రికను విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అందించారు. విశ్వకర్మ మహా యజ్ఞ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాలుపంచుకోవాలని తాసిల్దార్ సింగారావును కోరారు. మండలంలోని కస్యాపురం గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం వద్ద సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీ గాయత్రీ సమేత విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం, మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘం 21వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు తక్కెళ్ళపాటి రామకృష్ణ, కార్యదర్శి తక్కెళ్ళ పాటి నాగేంద్రప్రసాద్, ట్రెజరర్ రావినూతల శ్రీనివాసరావు, సంఘ సలహాదారులు మేడూరి నాగేశ్వరరావు , మురికిపూడి ఓంకార శర్మ తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం విద్యార్థుల విజయకేతనం



చీమకుర్తి, మేజర్ న్యూస్: స్థానిక చీమకుర్తి భాష్యం విద్యార్థులు ఈ నెల 13,14 తారీకుల్లో జరిగినటువంటి తెలంగాణ ఫ్లయింగ్ టెన్నిస్ అసోసియేషన్ లో ఆంధ్ర తరపున సీనియర్ గర్ల్స్ టీం ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకని సాధించారు. జూనియర్ బాయ్స్ జూనియర్ గర్ల్స్ ద్వితీయ స్థానంలో వెండి పతకం సాధించారు. ఇంతటి ఘనవిజనికి కారణమైనటువంటి విద్యార్థిని విద్యార్థులకు మరియు పిడి సార్ కి ప్రిన్సిపల్ సార్ కి ఉపాధ్యాయ, ఉపాధ్యాయతర సిబ్బంది కి ప్రకాశం జిల్లా జోనల్ ఇన్చార్జ్ అయినటువంటి శ్రీకృష్ణ గణేష్ గారు మరియు బ్రాంచ్ ఫాలోఅప్ ఆజాద్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## పూలే, అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: పూలే, అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలని టంగుటూరు మండలం, ఆలకూరపాడు గ్రామస్తులు కలెక్టరేట్ మీకోసంలో వినతిని అందజేశారు. కలెక్టర్‌కు వినతిని అందజేసి ఆంజనేయులు వివరించారు. ఐకమత్యంగా జిల్లా కలెక్టర్ వారిని కలిసి విగ్రహాలకు రక్షణ కల్పించి వాటిని త్వరలో జరగబోవు పూలే, అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలని కలెక్టర్ గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ విగ్రహాలకు పూర్తి రక్షణ కల్పిస్తానని అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ వారిచే రక్షణ కల్పిస్తామని బీ.సీ కులస్తులకు హామీ ఇవ్వడం జరిగింది. కలెక్టర్‌ని కలిసిన వారిలో బి.సి సమైక్య సమితి అధ్యక్షులు ధరనికోట లక్ష్మీనారాయణ, బి.టి.పి నాయకులు మద్దిరాల మాధవరావు, పూలే,అంబేద్కర్ విగ్రహ కమిటీ నాయకులు ఉప్పుటూరి వెంకట్రావు, పులి కోటేశ్వరరావు, బ్రాహ్మణ కాక శ్రీనివాసరావు, కొణిజేటి తిరుపాలు ,అద్దంకి వెంకటేశ్వర్లు చవటపాలెం వెంకటేశ్వర్లు, ఎండ్లూరి కొండలరావు,ఉప్పుతెర్ల వెంకయ్య, టంగుటూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రకాశం యానాది కాలనీలో సీజనల్ వ్యాధులపై అవగాహన

కొత్తపట్నం,మేజర్‌న్యూస్:ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సోమవారం ప్రకాశం యానాది కాలనీలో ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నవ్యారెడ్డి తన సిబ్బందితో ప్రకాశం యానాది కాలనీలో ఈ మాసంలో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కాలనీ పరిధిలో గృహ సందర్శన, ఎవరికైనా జ్వరముతో భాద పడుతున్నారా దానిపై కొత్తపట్నం మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి శేషుబాబుతో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శేషుబాబు మాట్లాడుతూ ఏమైనా ఆరోగ్య పరమైన సమస్యలు ఉంటే ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ప్రతి ఒక్కరూ చూపించుకోవాలని చెప్పడం జరిగింది. ప్రకాశం యానాది కాలనీలో ప్రభుత్వ స్కూల్ అవరణలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌ను సందర్శించారు.



## విశ్వకర్మ జయంతి మహోత్సవాలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎస్‌కెఆర్ చెవిటి,మూగ పిల్లల ఆశ్రమ పాఠశాలలో శ్రీ విశ్వకర్మ విశ్వకర్మ జయంతి జయంతోత్సవాలు సిద్దు సేవా ట్రస్ట్, ముప్పవరం, జె పంగులూరు మండలం, బాపట్ల జిల్లా వారి ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ భగవానుని జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెవిటి, మూగ పిల్లల ఆశ్రమ పాఠశాలలోని 100మంది విద్యార్థినీ, విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ సిద్దు.వెంకట సుబ్బారావు మాట్లాడుతూ మా నాన్నగారైన కీర్తిశేషులు సిద్దు కోటేశ్వరరావుకి ఘన నివాళులర్పించి, ఆయన జ్ఞాపకార్థం సందర్భంగా ఎస్‌కెఆర్ బధిరుల ఆశ్రమపాఠశాల విద్యార్థి విద్యార్థులకు భోజనాలు ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు.ఎస్‌కెఆర్ బధిరుల ఆశ్రమపాఠశాల ప్రిన్సిపాల్ అంజిరెడ్డి మాట్లా డుతూ సిద్ది సుబ్బారావు, శ్రీ విశ్వకర్మ సిద్ది సేవా ట్రస్టు ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.

## కె.వి పాలెంలో "అంబేద్కర్" విగ్రహానికి భూమి పూజ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు సూచించిన మార్గం అనుసరణీయం వారి బాటలో అందరూ నడవాల్సిన అవసరం ఉందని చీమకుర్తి జడ్పిటిసి సభ్యులు వేమా శ్రీనివాసరావు అన్నారు చీమకుర్తి మండలం కె.వి పాలెం గ్రామంలో సామాజిక భావన ప్రాంగణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ నిర్మాణం కొరకు భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామములోని పెద్దలు మహి ళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని భూమి పూజ కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో కె.వి పాలెం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వేమా చిన్న కోటేశ్వరరావు మాజీ సర్పంచ్ రాయపూడి కోటయ్య పారాబత్తిని పేరయ్య వేమ ఎలమందయ్య వేమా బాల కోటేశ్వరరావు పారాబత్తిన ప్రభాకర్ బత్తుల కొండలరావు యువకులు మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభే సమాజానికి వెలుగునిచ్చే దీపం

### ఎస్వీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకల్లో సీఐ భీమా నాయక్



పామూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు చదువుతో పాటు ప్రతిభను పెంపొం దించుకోవాలని ప్రతిభే రేపటి సమాజానికి వెలుగునిచ్చే దీపమవుతుందని సిఐ బీమా నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని అనిల్ గార్డెన్స్ ఆవరణలో ఎస్వి కళాశాల, ఈటియన్ అండ్ ఎల్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎస్.వి జూనియర్ కళాశాల, ఈ.టి.ఎన్ అండ్ ఎల్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. కళాశాల కరస్పాండెంట్ ఏలూరి సుబ్బారావు పాల్గొన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు వేడుకలను రంజింపజేశారు. పాటలు, నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్వి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీసాల వెంకటేశ్వర్లు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు



# కిట్స్‌లో ఇంజనీర్ల దినోత్సవం



మార్కాపురం, మేజర్‌న్యూస్: కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (కిట్స్) కళాశాలలో, ఇంజనీర్ల దినోత్సవం నేడు ఘనంగా నిర్వహించారు. భారత ప్రఖ్యాత ఇంజనీర్, 'భారత రత్న' అవార్డు గ్రహీత, జాతీయ ప్రణాళికకర్త సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా, కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రంగనాయకులు అధ్యక్షత వహించారు. విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బ్లాక్-ఎ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్ ఎం. విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రంగనాయకులు మాట్లాడుతూ సర్ విశ్వేశ్వరయ్య భారత ఇంజనీరింగ్ చరిత్రలో చిరస్మరణీయ వ్యక్తిత్వం. ఆయన కృషి, ఆవిష్కరణలు ప్రతి ఇంజనీర్‌కు మార్గదర్శకాలు. ఇంజనీరింగ్ అనేది కేవలం సాంకేతికతకే పరిమితం కాదు, అది సమాజానికి మేలు చేసే పరిష్కారాలను సృష్టించే శక్తి. మన విద్యార్థులు ఆయన స్ఫూర్తిని అనుసరించి కొత్త ఆవిష్కరణలతో ముందుకు సాగాలి" అని ప్రేరణాత్మకంగా పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఆయన పర్యవేక్షణలో ఎన్ఎస్ఎస్ బృందం సమన్వయంతో జరిగింది. విద్యార్థులు పెద్ద సంఖ్య లో పాల్గొని సర్ ఎం.విశ్వేశ్వరయ్య విశిష్ట సేవలను స్మరించి గౌరవం తెలియజేశారు.



## నిరుపేద కుటుంబానికి సాయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో, ప్రతి సోమవారంలో భాగంగా, కర్లపాలెంలో నివసిస్తున్న ఒక పేద ఒంటరి మహిళకు 10 కేజీల బియ్యం ఫౌండేషన్ అధ్యక్షులు శివాజీ రాజు అందజేసినారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ మా వంతు సహాయంగా బియ్యము, నిత్య వసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్నవారికి ఆర్థిక చేయూత అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతెన సుబ్బరాజు, కూణం కృష్ణ, మంతెన రామరాజు (వరంగల్), చాపల సుబ్రమణ్యం, కళ్యాణ చక్రవర్తి, బోయపాటి భాస్కర్, రాజేష్, తిరువీధుల రవికుమార్, మంతెన సతీష్ కుమార్, కృష్ణ కాంత్ పాల్గొన్నారు

## నేడు స్మార్ట్‌కార్డుల పంపిణీలో పాల్గొనున్న ఎమ్మెల్యే



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్:వేమూరు మండలం జంపని గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఉదయం 10 గంటలకు వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు సమక్షంలో పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సిబ్బంది తెలిపారు.సోమవారం వారు తెలిపిన వివరాల ప్రకారం వేమూరు నియోజకవర్గ మాజీ మంత్రి, శాసనసభ్యులు ఆనందబాబు అభ్యర్థితుల ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డులను అందజేయనున్నారు.ఈ కార్యక్రమం జంపని రేషన్ షాప్ నెంబర్-10(చెరువు సెంటర్-రాముల వారి గుడి వద్ద) జరుగ ఉన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవల సిందిగా వారు కోరారు.



## గ్రంథాలయం అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా గ్రంథాలయ సంస్థ గుంటూరు ఉత్తర్వులు ప్రకారం గ్రంథాలయాభివృద్ధి కొరకు నూతన అభివృద్ధి కమిటీని ఏర్పాటుకు ఆదేశాలు జారీ అయినందున ఆసక్తి గలవారు అభివృద్ధి కమిటీ ఏర్పాటులో భాగస్వాములు కావాలని లైబ్రేరియన్ శివాజీ గణేషన్ తెలిపారు. స్థానిక విద్యావేత్తలు, స్థానిక పెద్దలు, వివిధ స్వచ్ఛంద సంస్థల్లో పనిచేస్తున్న పెద్దలు, పాఠకులు ఈనెల 18వ తారీకు ఉదయం 10 గంటలకు బాపట్ల శాఖ గ్రంథాలయంలో ఈ ప్రక్రియ జరుగుతుందని గ్రంథాలయాలు పట్ల ఆసక్తి ఉన్నవారు ఈ అభివృద్ధి కమిటీలో పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.

## లోక్ అదాలత్‌లో సివిల్ క్రిమినల్ కేసులు పరిష్కారం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు గిద్దలూరు కోర్ట్ ప్రాంగణంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ నందు రెండు బెంచ్‌లు ఏర్పాటు చేసి సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించడం జరిగినది. సివిల్ బెంచ్‌కు ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్, మెంబర్లుగా జి.ఆనంద్ కుమార్, షేక్.ఫాజిల్ వ్యవహరించారు.క్రిమినల్ బెంచ్ కు ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్ చంద్ర మెంబర్లుగా మోడి.పిచ్చయ్య, వి.వి.ఎన్ సుధీర్ కుమార్ వ్యవహరించారు. పరిష్కరించబడిన కేసుల వివ రాలు 16 సివిల్ కేసులకు 69,67,639 రూపా యలు, 33 క్రిమినల్ కేసులకు 18,05,938 రూపాయలు, 93 అడ్మిషన్ కేసులకు 9,300 రూపాయలు, 540 పెట్టి కేసులకు 54,000 రూపాయలు, ఒక బ్యాంకు పి.ఎల్.సి కేసుకు 4,50,000 రూపాయలు, 7 టెలిఫోన్ పి.ఎల్.సి. కేసులకు 3,220 రూపాయలు. మొత్తం 690 కేసులకు 92,90,097 రూపాయలు కక్షిదారులకు అందినది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు బార్ అసోసియేషన్ కమిటీ మెంబర్లు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, పోలీస్ అధికా రులు, బ్యాంకులు, టెలిఫోన్ అధికారులు, కక్షిదారులు, కోర్టుల సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు పంచాయతీ టిడిపి అధ్యక్షుడుగా తిరపతయ్య



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామపంచాయతీ టిడిపి అధ్యక్షుడుగా ఉప్పలపాడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ఇసుకపల్లి తిరపతయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మాజీ అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య అధ్వర్యంలో జరిగిన ఉప్పలపాడు పంచాయతీ టిడిపి నాయకులు కార్యకర్తల సమావేశంలో ఇసుకపల్లి తిరపతయ్యను గ్రామటిడిపి అధ్యక్షుడుగా ఎన్నుకోగా ఉప్పలపాడు పంచాయతీ టిడిపి కార్యవర్గాన్ని మండల టిడిపి నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడుగా ఎన్నికైన తిరపతయ్యను కార్యవ ర్గాన్ని పలువురు నాయకులు అభి నందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు పలువురు మాట్లాడు తూ ఉప్పలపాడు పంచాయతీ నందు అన్నివర్గాలను సమన్వయం చేసుకుని టిడిపిని అభివృద్ధి చేయాలని నూతన కార్యవర్గానికి సూచించారు. అనంతరం అధ్యక్షుడుగా ఎన్నికైన ఇసుకపల్లి తిరపతయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో పంచాయతీ టిడిపి అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అదేవిధం గా గ్రామానికి చెందిన మండల సొసైటీ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకటరెడ్డి, గ్రామ టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి కార్యకర్తలు, అభిమానులు ప్రతిఒక్కరి సలహాలు సూచనలు తీసుకుని టిడిపిని అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## యూరియా పంపిణీ చేసిన బొబ్బూరి రమేష్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన సిఎస్ పురం రైతుసేవా కేంద్రంలో మండలంలోని రైతులకు యూరియా, ఎరువులు మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ఏయంసి డైరెక్టర్ బి.వెంకటరమణ పలువురు నాయకులు మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు అధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొబ్బూరి రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేకదృష్టితో మండలానికి అవసరమైన యూరియాను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు కొందరు కావాలని దురుద్దేశపూర్వకంగా ప్రభు త్వంపై నిందలు వేయడానికి రైతుల్లో అపోహలు సృష్టిస్తున్నారని మండలంలో రైతులకు కావలసినంత యూరియా అందుబాటులో ఉన్నట్లు రైతుసంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు యూరియా అవసరమైన రైతులు రైతు సేవాకేంద్రాల్లో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని యూరియాపై అపోహలు నమ్మవద్దని అన్నారు. కార్యక్రమంలో వ్యవ సాయ అధికారి మధుబాబు, బొబ్బూరి రమేష్, బందారు వెంకటరమణ, కోనంగి వెంకట కొండయ్య, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, వి.వెంకట నారాయణ, యస్.యస్.వాసు, కె.యేసు, జి.నాగేశ్వరరావు, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్మీ జవాన్‌కు నివాళులర్పించిన అశోక్ బాబు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ కీర్తిశేషులు పురమా గోపరాజు ద్వితీయ వర్ధంతి సందర్భంగా సోమవారం వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు వైసీపీ నాయకులతో కలిసి గ్రామంలోని పురమా గోపరాజు ఘాట్ వద్ద పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గోపరాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అశోక్ బాబు తో పాటు రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి గాదె శివరామ కృష్ణ రెడ్డి,భట్టిప్రోలు మండల కన్వీనర్ పదమటి శ్రీనివాస రావు,పల్లెకోన సర్పంచ్ బొల్లేద్దు ప్రతాప్,తదితర వైఎస్ఆర్‌పి నాయకులు, కార్యకర్తలు, పలువురు అభిమానులు గోపరాజుకు ఘాట్ వద్ద నివాళులర్పించారు.



## మండల స్థాయి ఆటల పోటీలను జయప్రదం చేయాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల స్థాయిలో ఈనెల 17, 18, 19 జరుగునున్న స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆటల పోటీలు జయప్రదం చేయాలని మండల విద్యాశాఖ అధికారులు మహతి బాలాజీ, సిహెచ్ ఆనందరావు పేర్కొన్నారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ల సమీక్ష సమావేశంలో పరు పాల్గొని మాట్లాడుతూ మండలంలో మూడు రోజులు జరిగే స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆటలు పోటీలు జయప్రదం చేయుటకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ అరుణ, టి.అశోక్ బాబు, రాజ్యలక్ష్మి, పి.వెంకట్రావు, చిరంజీవి, మోహన రావు, ప్రశాంతి, కౌసల్య, శ్రీవిద్య, సుప్రజ తదితర పీడీలు పాల్గొన్నారు.



## కళాకారులకు ఘన సత్కారం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎండ్లూరు క్రిస్టియన్ పాలెంలో దళిత నాయకులు, గ్రామ మాజీ వైస్ సర్పంచ్, సీనియర్ పౌరాణిక కళాకారులు అట్లూరి పెద్ద బంగారు మొదటి వర్ధంతి కార్యక్రమంలో భాగంగా 25 మంది కళాకారులను ఘనంగా సత్కరించారు. బంగారు చిత్రపటానికి బహుజన రచయితల వేదిక ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు అట్లూరి రామారావు ఆధ్వర్యంలో కళాకారులతో కలిసి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అట్లూరి రామారావు మాట్లాడుతూ బంగారు ముఖ్యంగా నిరుపేదలు తమ కష్ట నష్టాలను కేవలం కలల రూపంలో తెలియపరుస్తూ చారిత్రక కాదలను తమ కలల ద్వారా తెలియపరుస్తూ ఆనందిస్తూ ఇతరులను ఆనందపు చేస్తూ తమ జీవన విధానాన్ని సుఖసంతోషంతో గడిపే వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అట్లూరి ఎలమంద, బెన్ని, జకరయ్య, చిన్న బంగారు సుధాకర్, సుదర్శన తదితరులు పాల్గొన్నారు.

## 16 నుండి బాలబాలికలకు టెన్నిస్ టోర్నమెంట్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో అండర్ 14, 17 బాల బాలికలకు టెన్నిస్ సెలక్షన్స్ కమ్ టోర్నమెంట్ ఈ నెల 16వ తేది మంగళవారం స్థానిక గిద్దలూరు నందు రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న శాప్ టెన్నిస్ స్టేడియం నందు గిద్దలూరు మండల స్కూల్ గేమ్స్ స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ఈ నెల 17వ తేదీ బుధవారం నుండి ఈ నెల 18వ తేదీ గురువారం వరకు జరుగుతాయని గిద్దలూరు మండల విద్యాశాఖాధికారులు అశ్వినికుమార్, పోలా నాగ భూషణ్ రెడ్డి తెలియజేశారు. ఆసక్తి గల క్రీడాకారులు వారి స్టడీ సర్టిఫికేట్‌లతో, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రంతో చీఫ్ ఆర్గనైజర్ సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ గుర్రం శోభన్ బాబు, మండల స్కూల్ గేమ్స్ కోఆర్డినేటర్ స్వర్ణ శ్రీనివాసరెడ్డిలను ఉదయం 9 గంటలకు సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## క్విస్ కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే

### ఐడియా థాన్ నిర్వహించిన యాజమాన్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్: మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైకిన్ ఎయిర్ కండీషనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మాన్యుఫ్యాకర్చరింగ్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ జోషి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇంజనీర్స్ డే సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వ రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు కార్యక్ర మాలను ఏర్పాటు చేశారు. దాంట్లో భాగంగా నిర్వహించిన ఐడియాథాన్‌కి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. దాదాపు 60 సరికొత్త ఐడియాలు, ప్రాజెక్ట్ లతో విద్యార్థులు ఐడియాథాన్‌లో పోటీపడ్డారు. విద్యార్థుల ఐడియాలను పరిశీలించిన ఒంగోలుకు చెందిన జాజీ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిథులు విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్ లు, ప్రోటోటైప్ లను పరిశీలించి వారికి బహుమతులు అందజేశారు. ఈ ఐడియా థాన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్విస్ విజార్డ్స్ తేజస్విని టీమ్‌కి మొదటి బహుమతి, బీ సాల్వ్ పి.మహీంద్ర టీమ్‌కి రెండో బహుమతి, సైబర్ షీల్డ్ ఎస్ కె.ఇమ్రాన్ టీమ్‌కి మూడో బహు మతి అందజేశారు. ఈ ఐడియాథాన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని స్మార్ట్ ఇండియా హ్యాక్ థాన్‌కి పంపించనున్నట్లు డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బా రావు తెలియజేశారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ప్రాజెక్ట్‌లకు సంబంధించి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని, దాని ద్వారా విద్యార్థులకు నైపుణ్యాలు మెరుగుపడతాయని విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి అన్నారు. ఈ సందర్భంగా అందరికీ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి హనుమంతరావు, డీన్‌లు, డైరెక్టర్లు, హెచ్ వోడీలు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సీఎస్ సీడీఈ డీన్ డాక్టర్ భార్గవ్ అండ్ టీమ్ పర్యవేక్షించారు.

# గంజాయిని పట్టుకున్న రాక్సీ

### ఒంగోలు రైల్వే స్టేషన్‌లో రైళ్లలో విస్తృత తనిఖీలు

### 15కేజీల గంజాయి, రూ.75వేలు నగదు స్వాధీనం, ఇద్దరు వ్యక్తులు అరెస్టు



ఒంగోలు, మేజర్‌న్యూస్: గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, సిబ్బంది, మాదకద్రవ్యాలను గుర్తించే డాగ్ స్క్వాడ్ రాక్సీతో కలిసి పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులు, ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా తనిఖీ చేశారు. పూరి నుండి తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో ప్రకాశం జిల్లా పోలీస్‌లు తనిఖీలు చేపట్టగా గంజాయి వంటి మత్తు పదార్థాలను స్వల్ప పరిమాణంలోనైనా రాక్సీ తన వాసన శక్తితో సులభంగా రైల్లో గంజాయిని గుర్తించింది. సుమారు 15 కిలోల గంజాయి రూ.75వేలు నగదును స్వాధీనం చేసుకొని, ఇద్దరు వ్యక్తులు ముజీబ్ రెహమాన్ (49) కానూర్ జిల్లా, కేరళ. రేణు(40) బెహెరా, కలపడ గట్టు గ్రామం, బరం పూర్ జిల్లా, ఒడిస్సా అదుపులోకి తీసుకున్నారు. అదే అదేవిధంగా ఏడుగురు అనుమానితుల వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం జిఆర్‌పి పోలీసులకు అప్పగిం చారు. రాక్సీ జాగిలం ముఖ్యంగా వాహనాల తనిఖీలు, బస్సులు, రైళ్లు, లారీలలో దాచిన మత్తు పదార్థాలను గుర్తించడంలో రాక్సీ కీలక పాత్ర పోషి స్తుంది. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. గంజాయి, మాదక ద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266కు తెలియ జేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్, ఎస్సైలు శ్రీకాంత్, ఆంజనేయులు, చెంచయ్య, శివరామయ్య, ఆర్పీఎఫ్, జీఆర్‌పీ ఎస్సై మధుసూదన్ రావు, అధికారులు, ఈగిల్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు కలెక్టర్లతో సమావేశం

### ప్రత్యేక్ష ప్రసారాన్ని వీక్షించిన జేసి గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో సోమవారం ప్రారంభమైన అన్ని జిల్లాల కలెక్టర్ల కాన్ఫరెన్స్‌ను ప్రత్యక్ష ప్రసారం ద్వారా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, ఇతర అధికారులు ప్రకాశం భవనము వీడియో కాన్ఫరెన్స్ హాలులో వీక్షించారు. రెండు రోజులపాటు జరిగే ఈ కాన్ఫరెన్స్‌లో శాఖల వారీగా వివిధ అంశాలపై కలెక్టర్లకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేయనున్నారు. దీనికి సంబంధించి ప్రత్యేక టైం టేబుల్‌ను కూడా రాష్ట్ర అధికారులు రూపొందించారు. ఆయా



వివరాలను జిల్లా స్థాయి అధికారులకు తెలియజేసి, ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించాలని ఆదేశించారు. ఈనేపథ్యంలో జాయింట్ కలెక్టర్‌తో పాటు సంబం



ధిత శాఖల ఉన్నతాధికారులు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.

# ముగిసిన జేసిఐ ఒంగోలు వారోత్సవాలు



ఒంగోలు,మేజర్‌న్యూస్: ఈనెల 15వ తారీఖున కాపు కళ్యాణమండపంలో జెసిఐ ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రారంభమైన జెసి వారోత్సవాలు నేటితో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ముగింపు కార్యక్రమంలో జె సిఐ ఇంటర్నేషనల్ కమిషన్ ఛైర్మన్ జెసిఎన్. బి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జేసి వారోత్సవాల నిర్వహణలో దేశంలోనే జేసిఐ ఒంగోలు ఘనమైన కీర్తిని కలిగి ఉందని, ఏ కార్యక్రమం చేయాలన్నా జేసిఐ ఒంగోలుదే అగ్రస్థానం అని తెలిపారు. జేసిఐ వారోత్సవాలలో సుమారుగా 70 పాఠశాలల నుంచి 5000 మంది విద్యార్థులు రకరకాల పోటీలలో పాల్గొన్నారు. జేసీ వారోత్సవాల చైర్మన్ జేసి శివకోటి రెడ్డి మాట్లాడుతూ వారోత్సవాలు నిర్వహణలో సహకరించిన ప్రతి పాఠశాల కరస్పాండెంట్‌కు తన ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా వారోత్సవాలు ఎంతో విజయవంతం చేసినందుకు జేసి వారోత్సవాల కో- చైర్మన్లు జెసి గంధ వల్ల బాలకృష్ణ, జేసి శబరి నాద్ నాయర్, సెక్రెటరీ జెసి శ్రీనివాసరావు, జెసిఅనిల్ కుమార్, ట్రెజరర్ జేసి బాలసుబ్రమణ్యంకి జెసి వీక్ కోఆర్డినేటర్‌లు జెసి సోమినేని సురేష్, జేసి ఆత్మకూరు బ్రహ్మయ్య జేసి ఆంధ్ర శ్రీనివాసరావు, జెసి కసిబిసి నాగేశ్వ రరావు, జెసి డాక్టర్ జి.రవికుమార్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానం చేసిన కమలపత్ర అవార్డు జేసి సూరే ఏడుకొండలుకి, అవుట్ స్టాండింగ్ యంగ్ పర్సన్ అవార్డు డాక్టర్ ఆంజనీ ప్రియ దర్శినికి ఉత్తమ బిజినెస్మెన్ అవార్డు కామేపల్లి సీతారామయ్యకి అలాగే సూపర్ కిడ్ అవార్డు చిరంజీవి గంధ వల్ల రాధా రమణకి అందజేశారు. వారితో పాటుగా ప్రొఫెషనల్ అవార్డ్స్‌లో ఉత్తమ పోలీస్‌గా చిరంజీవికి, ఉత్తమ లైన్మెన్‌గా దగ్గుబాటి శ్రీనివాసరావుకి, ఉత్తమ పోస్ట్ మాన్‌గా నాగమణికి ఉత్తమ నర్సుగా సుజాతకి ఉత్తమ గోల్డ్‌స్మితగా సురేష్‌కి అవార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో జేసీఐ నేషనల్ పాస్ట్ ప్రెసిడెంట్ జేసి ఎన్ రామకృష్ణ, ఐపీపీ కే వరుణ్ కుమార్, సరస్వతి రమణారెడ్డి, హర్షిని రవికుమార్, ప్రతిభ వెంకటేశ్వర్లు, ఆత్మకూరి బ్రహ్మయ్య, బొమ్మల శ్రీనివాసరావు, వివి రమణ, సెక్రటరీ మాజేటి గణేష్, ట్రెజరర్ కసిబిసి వీర బ్రహ్మం కేకే రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు 'మీకోసం'కు 58 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కా రించుటయే లక్ష్యంగా జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ కె.నాగేశ్వరరావు పర్య వేక్షణలో పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 'మీకోసం' నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదులను పోలీస్ అధికారులు స్వీకరించి వారితో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, సీసీయస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## యుటిఎఫ్ రణభేరి వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండలం గమండ్ల పాలెం జడ్పీహెచ్ స్కూల్ లోయుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు శెట్టి రవి రణభేరి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి 19 వరకు బైకు జాతర కార్యక్రమం నిర్వహిస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో 19వ తారీకు సాయంత్రం 6 గంటలకు ఒంగోలు నుండి మొదలయ్యే బైక్ కార్యక్రమాలకి మన మండలం నుంచి ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్ వి కొండారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఉమామహేశ్వరరావు, జయరామిరెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ హిందీ భాషా దినోత్సవ వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న దోర్నాల నందు జాతీయ హిందీ దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు హిందీ భాష ప్రాముఖ్యత తెలియచేసి ప్రతి ఒక్కరూ హిందీ నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. అదే పాఠశాల హిందీ ఉపాధ్యాయులు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ హిందీ భాష నేర్చుకున్న వారు భారత దేశంలో ఎక్కడైన ఉద్యోగాలు చేసుకొనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు. హిందీలో ప్రావీణ్యం చూపిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.

# సెయింట్ ఆన్స్‌లో 'ఇంజనీరింగ్ డే' వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో సోమవారం ఐఎస్‌టిఇ స్టూడెంట్ ఆధ్వర్యంలో 'ఇంజినీర్స్ డే' సందర్భంగా 'భారత రత్న' సర్.మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.కె.జగదీష్ బాబు మాట్లాడుతూ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సివిల్ ఇంజినీర్‌గా భారతదేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు అంకిత భావంతో సమాజమునకు ఉపయోగపడే నూతన ఆవిష్కరణ రూపొందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భముగా విద్యార్థులు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవిత చరిత్రను, ఆయన రూపొందించిన వివిధ ప్రాజెక్టుల విశిష్టత గూర్చి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.ప్రసాద రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆర్ అండ్ బి, డివిజన్, బాపట్ల, పి.చంద్రశేఖర్, జనరల్ మేనేజర్, కావేరి ఇంజినీరింగ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, హైదరాబాద్, డి.నళిని, డెప్యూటి ఇంజినీర్, ఆర్ అండ్ బి డివిజన్, చీరాల పాల్గొనివిద్యార్థులకు తమ సందేశాలను అందజేశారు. ఈ కార్యక్రమములో డా. సి. సుబ్బారావు, డైరక్టర్ ( అక్రిడిటేషన్స్, ఆర్ అండ్ డి) ఆర్.రమణమూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పాల్గొని ఇంజినీర్స్ డే సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఐఎస్‌టిఇ సెక్రటరి డా.పి.వి.ఎస్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున ముందస్తు జాగ్రత్త పాటించాలని ఇంచార్జి సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్ తెలిపారు. స్వస్తి నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. అందులో భాగంగా అన్ని ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. సచివాలయాల స్థాయిలో వైద్య శిబిరాలు జరుగుతాయన్నారు. ప్రజలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున కాచి వడపోసిన తాగునీరు మాత్రమే తీసుకోవాలన్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## గంగవరంలో పారిశుధ్య పనులు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరి, ఆరోగ్య శాఖ సిబ్బంది పర్యవేక్షణలో గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు. గంగవరం గ్రామ పంచాయతీ సోమవరప్పాడు ప్రధాన వీధుల్లో ఉన్నటువంటి సైడు కాల్వలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో దోమలు వ్యాప్తి చెందకుండా అరికట్టడానికి పారిశుధ్య పనులు చేపట్టారు. ఆరోగ్యశాఖ సిబ్బంది చాట్ల ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలి: ఏపిటిఎఫ్




కనిగిరి, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపిటిఎఫ్) రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'నిరసన వారం' కార్యక్రమంలో భాగంగా 5వ రోజు కనిగిరి జోన్ పరిధిలోని ఆరు మండలాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరూ కనిగిరి తహసీల్దార్ కార్యాలయం వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించి తాహసిల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నాయబ్ రసూల్, రాష్ట్ర కౌన్సిలర్ పి రాజ్ కుమార్ లు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి 15 నెలల దాటినా, ఉపాధ్యాయులకు రావలసిన సరెండర్ లీవ్, డిఏ బకాయిలు ఏవి విడుదల కాలేదని, ఆర్థికపరమైన సమస్యలు ఎక్కడికి అక్కడే పేరుకుపోయాయని, ఉద్యోగ ఉపాధ్యాయులలో ఉన్న అసంతృప్తిని ప్రభుత్వం గుర్తించి పెండింగ్‌లో ఉన్న 4 డీఎలను తక్షణమే విడుదల చేయాలనీ, సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, మెమో 57 ను తక్షణం అమలు చేయాలని, 30శాతం ఐఆర్ ప్రకటించాలని, పిఆర్‌సి కమిటీను వెంటనే నియామకం చేయాలని, ఉపాధ్యాయులకు రావలసిన అరియర్స్ చెల్లించాలని, రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎన్కాష్మెంట్, గ్రాట్యుటీ వెంటనే చెల్లించాలని, అనవసర యాప్ లు, అసెస్మెంట్ బుక్ లెట్ విధానాన్ని రద్దు చేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ కనిగిరి జోన్ నాయకులు తోట శ్రీనివాసులు, కె.రామ్మోహన్, మేకల శ్రీనివాసులు, మచ్చ ప్రసాద్, జెవిఎస్ ఆనంద్ బాబు, పి.మాలకొండయ్య, కెవి సుబ్బయ్య, యన్ రమేష్ బాబు, పెన్నా వెంకటేశ్వర్లు, కె.రామ సుబ్బారావు, జి.మల్లికార్జున రాజు, యం.నాగ మణి, ఎలిజబెత్, సౌజన్య, మహేశ్వరి, సుభాన్బీ,సి హెచ్ సునీతా దేవి, డి.పున్నమ్మ, పి.అరుణ, గాలి రవీంద్ర, యన్ గాంధీ, కె.చెన్నయ్య, పెంచల నరసయ్య, యన్‌వి నారాయణ, షేక్ నయుమ్, రంజాన్ బీ, ఇండ్ల ప్రసాద్, ఒంగోలు వెంకటేశ్వర్లు, షేక్ హమ్మద్, ఎలికా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## శక్తి యాప్‌పై అవగాహన

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు, యువతులు, బాలికల రక్షణ కోసం శక్తి అనే యాప్‌ని తీసుకొని వచ్చిందని ఇంకొల్లు సిఐ రమణయ్య విద్యార్థినులకు తెలియజేశారు. మండలంలోని స్థానిక చిన్నగంజాం జెడ్పీ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థినులకు శక్తి యాప్‌ను ఏ విధంగా వినియోగించుకోవలో శక్తి యాప్ ఎస్సై హరిబాబు వివరించారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ మహిళల ఆపద సమయంలో మొబైల్‌లో ఉన్న ఎస్.ఓ.ఎస్ యాప్ బటన్‌ను ఒక్కసారి నొక్కితే మహిళ ఉన్న ప్రాంతం వెంటనే సమీప పోలీస్ స్టేషన్ను సమాచారం చేరుతుందన్నారు. ఈ శక్తి యాప్‌లోని అత్యంత అధునాతన సమాచారంకి సంబంధించిన కీలకమైన ఉపయోగకరమైనవి ఉన్నాయన్నారు. ఆడబిడ్డల రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేకంగా యాప్ ప్రతి ఒక్కరూ విధిగా ఉపయోగించుకోవలని కోరారు. అనంతరం గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సై రమేష్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుల్స్ బాషా, సీతారామిరెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఫాగింగ్ నివారణ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు పంచాయతీ పరిధిలో దోమల నివారణ చర్యల్లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ సంయుక్తంగా సోమవారం ఫాగింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వీరబాబు సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




బాపట్ల, మేజర్‌న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ బాపట్ల టౌన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమం సోమవారం బాపట్ల అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కల్యాణ మం డపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీడీజీ ఎమ్‌జెఎఫ్ లయన్ సి.బాలస్వామి ముఖ్య అతి ధిగా పాల్గొని నూతనంగా ఎన్నిక కాబ డిన సభ్యులుచే ప్రమాణస్వీకారం చేయించారు. అధ్యక్షునిగా లయన్ దండే యజ్ఞానారాయణ, కార్యదర్శిగా లయన్ గణేశుల శివరామకృష్ణ, కోశాధికారిగా లయన్ బొనిగల రాజేంద్రప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సరస్వతీ మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల మరి యు కళాశాలలకు నాలుగు శానిటరీ డిస్పో సబుల్ మెషీన్లను అధ్యక్షులు తమ మొదటి సేవా కార్యక్రమంగా పాఠశాల, కళాశాల యాజ మాన్యానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాపట్ల జిల్లా కోఆర్డినేటర్ ఎమ్‌జెఎఫ్ లయన్ గోపాలం రఘుపతి రావు, లయన్ బూరుగుల సంగమేశ్వర శాస్త్రి , లయన్ గుండ్రెడ్డి సత్యన్నారాయణ, లయన్ అలపర్తి శ్రీనివాసరావు, లయన్ కోళ్ళపూడి సుధాకర్ గుప్తా, లయన్ బొమ్మిశెట్టి మణిక్యరావు, లయన్ తిమ్మన గౌరీ ప్రసాద్ శర్మ, లయన్ గుండ్రెడ్డి నాగేశ్వరరావు, లయన్ పఠాన్ శ్రీను బాషా, పొన్నూరు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన కార్యవర్గాన్ని పలువురు దుశ్శాలువాలతో పూలమాలలతో అభినందించారు.



## నిర్మాణాలలో ఇంజనీర్ల కృషి ఎనలేనిది

చీరాల, మేజర్‌న్యూస్: నిర్మాణాల్లో ఇంజనీర్‌ల కృషి ఎనలేనిది అని మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివ రావు అన్నారు.సోమవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164వ జయంతిని పురస్కరించుకుని చీరాల మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, శరత్, విజయ్ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్,డిఈఈ,టిపిఓ, ఎన్విరాన్మెంట్ ఏఈ, ఆర్ఓ, టౌన్ సర్వేయర్, ఇండోర్, ఔట్ డోర్ మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఇంజనీర్ల సమాజ నిర్మాణంలో చేసిన కృషిని స్మరించుకోవడమే కాకుండా, యువ ఇంజనీర్లు విశ్వేశ్వరయ్య ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రసంగకులు ఆకాంక్షించారు.

## మిద్దె ఎక్కుతూ కాలు జారిపడి మహిళ మృతి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మిద్దె ఎక్కుతూ మెట్లమీద కాలుజారిపడి మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని వి.బైలు గ్రామంలో జరిగినది. వివరాలకు మండలంలోని వి.బైలు గ్రామానికి చెందిన బసివిసుబ్బయ్య భార్య బసివిలక్ష్మమ్మ(68) ఉదయం మిద్దెపైన గింజలు ఆరబెట్టేందుకు ఎక్కుతుండగా మెట్లమీద ప్రమాదవశాత్తు కాలుజారి కిందకు పడిపోయి తలకు తీవ్రగాయాలు కావడంతో వైద్యశాలకు తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి ప్రమాదం జరిగిన తీరు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతురాలికి భర్త, ఒక కుమార్తె ఉన్నారు. బసివి లక్ష్మమ్మ మృతితో వి.బైలు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కరేడు,ఉలవపాడు, మన్నేటికోట, ఆత్మ కూరు సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో అంటూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా లార్వా సర్వే, ఫీవర్ సర్వే సోమవారం నిర్వహించారు. పనికిరాని వస్తువులు, వాడని వస్తువుల్లో నీరు నిల్వ ఉన్న వాటిని పరిశీలించడం, నీరు నిల్వ ఉన్న వాటిని తొలగించడం, వారానికి ఒకరోజు నీటిని శుభ్రపరచడం వల్ల దోమల ఆవాసాలు లేకుండా చేయవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాభావం వల్ల డెంగ్యూ దోమ గుడ్లు పెట్టి అవి దోమలుగా తయారయ్యే అవకాశం ఉందని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కరేడు వైద్యాధి కారి డాక్టర్ అనిల్ కుమార్ కందుకూరు సబ్ యూనిట్ ఆఫీసర్ రామారావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్తు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ రంగంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు, ఒంగోలు జిల్లా విద్యుత్ ఉద్యోగులు జేఏసీ చైర్మన్ సిహెచ్ హరికృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై తమ ఆందోళనను వ్యక్తం చేశారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో జేఏసి చైర్మన్ హరికృష్ణ మాట్లాడుతూ 1999 ఫిబ్రవరి 1నుండి 2004 ఆగష్టు 31 వరకు మధ్య చేరిన ఉద్యోగులకు పెన్షన్ సదుపాయం తక్షణం కల్పించాలన్నారు. గ్రేడ్- జెఎల్ఎమ్‌లను క్రమబద్ధీకరించి,పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను వెంటనే అమలు చేయాలని కోరారు. దళారీ వ్యవస్థను రద్దు చేసి, కార్మికులకు నేరుగా వేతనాలు చెల్లించే విధానం అమలు చేయాలన్నారు. ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి, 'సమాన పనికి సమాన వేతనం' సూత్రాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏ లను బకాయిలతో సహా వెంటనే చెల్లించాలని, క్షేత్ర స్థాయిలో ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేసి, ఉద్యోగులపై పడుతున్న అధిక పని భారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జి.రమేష్, ఎస్.సుభాష్, కృష్ణ, కుమార్, హుస్సేన్ బాషా, జిసిహెచ్ అనంతయ్య, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.




## ఇంజనీర్లకు ఘన సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీర్లు శికాకొల్లి సురేష్‌ని, బద్వేలు మహేష్‌ని సత్కారం చేయడం అయినది. దేశంలో ఏ నిర్మాణాలు చేయాలన్నా ఇంజనీర్లు వెన్నెముక కనుక వారిని గుర్తించి సోమవారం ఇద్దరు ఇంజనీర్లను లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు వారు సత్కరించడం జరిగినది. క్లబ్ అధ్యక్షులు వలేటి రవీంద్ర, కార్యదర్శి లయన్ అద్దంకి శ్రీనివాసరావు, కోశాధికారి లయన్ ప్రసన్న కుమార్, లయన్స్ పూర్వ అధ్యక్షులు ఆలపాటి విష్ణు వర్ధన్, క్లబ్ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



## 30 మంది మహిళలకు చీరలు, ప్లేట్లు పంపిణీ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: 30 మంది పేద మహిళలకు, పురుషులకు యర్రెడ్ల సుబ్బారెడ్డి సుబ్బమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ముండ్లమూరులోని ఎస్టీ కాలనీలో 30 మంది పేద మహిళలకు ప్లేట్లు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ యర్రెడ్ల అనంతా రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మండలంలోని పేదలకు 1000 మందికి ప్లేట్లు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మా ట్రస్ట్ ద్వారా పేదలకు చేయూతనందించి వారి అభివృద్ధికి దోహదపడుతున్నామన్నారు.



## ప్రజల సమస్యలు పరిష్కరించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో ఇంటి స్థలం లేక ఇబ్బంది పడుతున్న అర్హులైన నిరుపేదలకు జగనన్న లేఅవుట్స్‌లో ఖాళీగా ఉన్న ప్రాంతంలో వారికి ప్లాట్లు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తహశీల్దార్ ఏవి రవి శంకర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. జగనన్న కాలనీ లేఅవుట్లో నిరుపేద ప్రజలు నివాసం ఉంటున్న ఆ ప్రాంతంలో స్మశాన వాటిక లేక అక్కడి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. తహసిల్దార్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తామని ఆయన హామీ ఇచ్చారని మున్సిపల్ చైర్మన్ తెలిపారు.



## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామ శివారులో స్థానిక ఎస్సై సింగంశెట్టి మల్లికార్జునరావు సిబ్బందితో కలిసి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ప్రత్యేక దాడులు నిర్వహించగా మద్యం సేవిస్తూ ఇరువురు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ఉన్నటువంటి గ్రామ శివారులలో అలాగే పాఠశాలల వద్ద గ్రామ సచివాలయాలు వద్ద రాత్రి సమయంలో ఎవరైనా మద్యం సేవించిన చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడతాయని ఎస్ఐ సింగంశెట్టి మల్లికార్జునరావు హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.2,36,288ల నారాయణస్వామి దేవస్థానం ఆదాయం





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాం చిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 2,36,288 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. వీటిలో పూజాటికెట్లు ద్వారా 70,810 లడ్డుప్రసాదం అమ్మకం ద్వారా 22,570 శాశ్వత అన్నదాన పథకానికి 51,876 దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి 85,516 పంచామృత అభిషేకం పూజలకు 5,516 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. మహాప్రాకారం నిర్మాణానికి విజయవాడ వాస్తవ్యులు పరుచూరి వాసుదేవరావు శ్రీమతి గాయత్రి దంపతులు 50,516 రూపాయలు అదేవిధంగా సిఎస్ పురం వాస్తవ్యులు యెల్చూరి వెంకటసుబ్బయ్య శ్రీమతి సుబ్బలక్ష్మమ్మ దంపతులు 35,000 రూపాయలు దేవస్థానం ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ సమక్షంలో అందజేసినట్లు ఇఓ నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు,దేవస్థానం సిబ్బంది ఉన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడపరాదు: ఎస్సై కె మాధవరావు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టూ కంభం రోడ్డు నందు సోమవారం వాహనాలను తనిఖీ నిర్వహించిన ఎస్సై కె.మాధవరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు హెల్మెట్ ధారణ లేకుండా వాహనాలు నడపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిని పరిశీలించి ఈ చలానా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో పలు వార్డులలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పారిశుధ్యానికి సంబంధించి వార్డులలో మున్సి పల్ కమిషనర్ రఘునాథరెడ్డి సోమ వారం స్వయంగా పర్యటించి పారిశుధ్య సిబ్బందితో నేరుగా మాట్లాడారు. వార్డుల నందు ప్రతిరోజు నిర్వహించే కార్యక్ర మాల గురించి శానిటరీ ఇన్స్పెక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లతో మాట్లాడుతూ వార్డుల నందు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుధ్య పనుల పురోగతిని తెలుసుకో వాలన్నారు. డ్రైనేజీ పూడిక తీత పనులను వేగవంతం చేయాలన్నారు. 21 వార్డులోని ఆంజనేయ అగ్రహారం పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించిన ఆయన పాఠశాల ప్రాంగణం మొత్తం మొక్కలతో పెరిగి అపరిశుభ్రంగా ఉండడం వలన పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బంది కలిగే పరిస్థితి ఉండటం వలన వెంటనే ఇంజనీరింగ్ సిబ్బందిని పిలిపించి తక్షణమే పాఠశాల ప్రాంగణాన్ని మొత్తాన్ని జె.సి.బి తో దగ్గరుండి చదును చేయించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్,సి.హెచ్ కరుణా పురపాలక సంఘ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది ఉన్నారు.



## ఘనంగా శ్రీహరిబాబు జన్మదిన వేడుకలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: తెదేపా బాపట్ల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీహరి బాబు జన్మదిన వేడుకలను సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో ఘనంగా జరిగాయి. మండలంలోని గోనసపుడి,సంతరావూరు, చిన్నగంజాం, కడవకుదురు గ్రామాల కార్యకర్తలు, నాయకుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం నక్కల వీర రాఘవులు, నక్కల తేజ, రాగాలు నక్కల తేజ, నాగరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించిన యుటిఎఫ్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శాంతియుతంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రణభేరి కార్యక్రమం నిర్వహిస్తున్న యుటిఎఫ్ రాష్ట్రనాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మండల యుటిఎఫ్ నాయకులు అన్నారు. విద్యారంగ ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ చేపడుతున్న నిరసనను అడ్డుకోవడం శోచనీయమని అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సుమారు 15నెలలు అయినా ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం ఎటువంటి చర్యలు తీసుకోలేదని అంతేకాకుండా పెండింగులో ఉన్న డీఏ బకాయిలు చెల్లించాలని పీఆర్‌సి కమీషన్ ఏర్పాటు చేయాలని బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులకు విముక్తి కలిగించాలని ఇతర ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని యుటిఎఫ్ కోరుతున్నట్లు మండల యుటిఎఫ్ డిమాండ్ చేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వి.సాంబశివరావు, యన్.వెంకటరామయ్య, పాదుషా, వెంకటరావు, తిరపతయ్య, శ్రీనివాసరాజు, వేమ నారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



## ఇందిరా కళాశాలలో ఇంజనీరింగ్ డే

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డేను ఘనంగా నిర్వహించారు. కళాశాల అధ్యాపకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విహెచ్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి విశ్వేశ్వరయ్య కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
16 సెప్టెంబర్ 2025



# ఎన్.ఎం.ఆర్ వేతనాలు సమస్యను పరిష్కరించాలి: బడుగు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పంచాయతీలో పనిచేస్తున్నటువంటి పారిశుద్ధ్య కార్మికులు (గ్రీన్ అంబాసిడర్స్, ఎన్ఎంఆర్ ) పెండింగ్ వేతనాల సమస్యను పరిష్కరించాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో హనుమంతునిపాడు ఎండిఓకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి తొలత మండలంలోని పరిస్థితి కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం సిహెచ్ ఆవులయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హనుమంతునిపాడు మండలంలోని 23 గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ఐదు సంవత్సరాల కాలం నుండి పెండింగ్ వేతనాలు ఉన్నాయని సంవత్సరాల తరబడి వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకోవడం అత్యంత దారుణమైన విషయం అన్నారు ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతినెల వేతనాలు తీసుకుంటుంటే ఎట్టి చాకిరి చేసేటువంటి కార్మికులు మాత్రం సంవత్సరాల తరబడి వేతనాలు ఇవ్వకుంటే వాళ్ల కుటుంబాలు ఏం తిని బతకాలని ప్రశ్నించారు గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ సర్పంచి మరియు పంచాయతీ కార్యదర్శి వేతనాలు చెల్లించే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఆమోదం లేకుండా మేము బిల్లులు పెట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తపరుస్తున్నారని తెలిపారు పంచాయతీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల పట్ల రాజకీయ కోణాన్ని పరిశీలించడం ద్వారా వేతనాలు పొందటం లేదని తెలిపారు ప్రభుత్వం నేరుగా పారిశుద్ధ్య కార్మికునికి అకౌంట్లో వేతనం పడేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు పారిశుద్ధ్య కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ప్రకటించినటువంటి 6000 వేతనంతో పాటు హెల్త్ ఓ హెచ్ ఏ 4000తో కలిపి మొత్తం పదివేల రూపాయలు ప్రతినెలా చెల్లించాలని ప్రభుత్వ ఆదేశాలు జీవో ఎంఎస్ నెంబర్ 75 తేదీ21- 6-25 ఉన్నప్పటికీ అమలు జరగటం లేదన్నారు కనీస వేతనం 26000 కార్మిక వర్గం డిమాండ్ చేస్తుంటే 21,000 ఇవ్వాలన్న హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం నామమాత్రం వేతనాలు ఇస్తున్నారని ఇవి కూడా సంవత్సరాల తరబడి పెండింగ్ పెడుతున్నారని కార్మికు లను రికార్డుగా గుర్తించి సచివాలయ సిబ్బంది హాజరు పట్టికలో పారిశుద్ధ్య కార్మికుని పేరు కూడా నమోదు చేసి రోజువారి హాజరు వేసే విధంగా రికార్డుగా రిజిస్టర్ హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే కార్మికులను సమీకరించి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 20 గ్రామాల నుండి గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## నేర నియంత్రణపై ఎస్సై అవగాహన

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కప్పలవారిపాలెంలో చందోలు ఎస్సై వెంకట శివకుమార్ స్థానిక గ్రామస్తులకు నేర నియంత్రణపై అవగాహన కల్పించారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామంలో యువత చెడు దారిన పట్టకుండా గ్రామస్తులు అందరూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వాడకంపై నిఘా ఉంచాలన్నారు. ఎలాంటి సంఘవిద్రోహక అవాంఛనీయ చర్యలు చేపట్టడానికి వీలు లేదని ఎస్సై తెలిపారు. అదేవిధంగా సెల్‌ఫోన్ మూలంగా ఎక్కువగా సైబర్ నేరాలు అధికమవుతున్నాయని, సైబర్ నేరాలపై అందరూ దృష్టి సారించాలని ప్రజలకు వివరించారు. మహిళల పట్ల అగౌరవంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవన్నారు. ఎస్ఐ వెంట స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక దిగుబడి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక దిగుబడి వస్తుందని ప్రకృతి వ్యవసాయ శాఖ ఇన్చార్జి నరసింహులు తెలిపారు. రైతులు ప్రకృతితో పండించిన పంటి కూరగాయలు, ఆకుకూరలు గంగవరం గ్రామంలో ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవితం ఎటువంటి జబ్బులు రాకుండా ప్రకృతితో రసాయన మందులు వేయకుండా పండించిన ఆకుకూరలు కాయగూరలు ప్రజలు తీసుకున్నట్లయితే వారి ఆరోగ్యం సుఖమయంగా ఉంటుందని ఆరోగ్య సమస్యలు రావని ఆయన ప్రజలకు తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులు మాయం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: తాసిల్దార్ కార్యాలయంలో భద్రంగా ఉండవలసిన రెవెన్యూ రికార్డులు మాయంపై చర్యలు తీసుకోవాలని బాపట్ల కలెక్టర్ వినోద్ కుమార్ కి ఫిర్యాదు చేసిన ఘటన సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ లోని ప్రజా పద్దుల పరిష్కార వేదికలో కార్యక్రమంలో జరిగింది.వివరాల్లోకి వెళ్తితే.. చినగంజాం మండలానికి చెందిన కట్టా శ్రీనివాసరావు తనకు సంబంధించిన చిన్నగంజాం రెవెన్యూ సర్వే నెంబర్ 463/6 నందు అవకతవకలు జరిగాయని , శాశ్వత రికార్డులు మాయం చేశారని దీనిపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం ఉభయ పార్టీలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: 2026లో రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం ఉభయ పార్టీలు ప్రయత్నాలు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసినందు వల్ల తామే గెలుస్తామని ధీమాతో ఉన్నది ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రం గతంలో తాము ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసామని ప్రస్తుతం కూటం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని భావిస్తుంది. ఈ క్రమంలో మండలంలోని గ్రామాల్లోని అంతర్గత సిమెంట్ రహదారులు వేయవలసిన చోట నిర్మాణం చేపడితే కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నదన్న విమర్శల వలన కొంతమేర ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకత చేసే అవకాశం ఉన్నదని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోరి ప్రజలకు మెరుగైన పాలన అందించే దిశగా అడుగులు వేస్తుందని తెలుగుదేశం పాలకులు భావిస్తున్నారు. ప్రస్తుతం గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీలలో చేపట్టవలసిన పనులు వెంటనే ప్రారంభించి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తే అధికార పార్టీకి మండలంలో గెలుపు అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ విషయంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి స్పందించి త్వరలో చూపినట్లయితే గ్రామాల్లో ఒకసారి పర్యటించి అవసరమైన మేరకు గ్రామాలఅభివృద్ధికి చొరవ చూపితే ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకు అధికార పార్టీకి గెలుపు అవకాశాలు మరింత మెండుగా కనిపిస్తున్నాయి. దీంతో ఉభయ పార్టీల్లో ఎన్నికల ముందు ప్రజలకు ఏ పార్టీ వారు ఎలాంటి గెలుపు కోసం కృషి చేస్తారో వేచి చూడాల్సిందే మరి.



## బైక్‌ను ఢీకొట్టిన కారు

### ఒకరికి స్వల్ప గాయాలు

చీరాల, మేజర్‌న్యూస్ మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్న కారు ఓ బైక్ ను ఢీ కొట్టి పరారైన ఘటనలో ఒకరికి స్వల్ప గాయాలు కాగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన చిన్నగంజాం టోల్గేట్ సమీపంలో సోమవారం రాత్రి జరిగింది.అందిన వివరాల మేరకు... చెన్నై రాష్ట్రంకు చెందిన ఎస్ కె జబిర్, ఎస్ కె ఇస్మాయేల్ ఇద్దరు బాపట్ల లోని ఓ శుభకార్యానికి హాజరై తిరిగి చీరాల జాతీయ రహదారి మీదగ చెన్నై వెళ్లేందు బైక్ పై ప్రయాణిస్తున్నారు.అయితే అదే జాతీయ రహదారిలో ఒంగోలు వైపు కు వెళుతున్న ఓ కారు పరిమితికి మించిన వేగంతో ప్రయాణిస్తూ చిన్నగంజాం టోల్గేట్ సమీపంలోని చెక్ పోస్ట్ వద్ద ఒక్కసారిగా ఢీకొట్టింది.దీంతో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు రోడ్డుపై పడిపోగా ద్విచక్ర వాహనం చెట్లలోకి దూసుకెళ్లింది.అయితే కారు డ్రైవర్ మాత్రం కారు ఆపకుండా అదే వేగంతో అక్కడ నుండి పరారైయ్యారు. వేగంగా వస్తున్న కారు ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.అయితే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితులను స్థానికులు అప్రమత్తమై 108 అంబులెన్స్ ద్వారా చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై అవుట్ పోస్ట్ పోలీసులు క్షతగాత్రుల నుండి వివరాలు సేకరించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పరారైన కారు డ్రైవర్ కోసం గాలిస్తున్నారు.



## వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి: ఎస్ఐ

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం టోల్ గేట్ సెంటర్ నందు వాహనాలను తనిఖీ చేసిన చందోలు ఎస్సై వెంకట శివకుమార్ వాహనాలకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఆటోలో ప్రయాణించేటప్పుడు ఎక్కువ మందిని ఎక్కించరాదని ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా చేస్తే ఎంతటి వారి పైన అయినా చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు. అతని వెంట సిబ్బంది ఉన్నారు.

## గేమ్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన హైవెండ్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జరిగిన ఆటల పోటీలలో హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు అత్యున్నత ప్రతిభను కనభరచినట్లు పాఠశాల సెక్రటరీ ,కరస్పాండెంట్ పెదమల్లు ఉదయచంద్రరావు తెలిపారు. ఖో ఖో ,వాలీ బాల్, కబడి, బ్యాడ్మింటన్, చెస్ ఆటల్లో అదెట్లిక్స్ వ్యక్తిగత విభాగంలో 100,400 మీటర్లు, షాట్ పుట్,లాంగ్ జంప్ ,4 ఐ100 విభాగాల్లో బానుచంద్రారెడ్డి, అండర్-17 లో పి.సాయిహర్ష, అరుణ్ కుమార్ రెడ్డి, అండర్-14లో ధరణిరెడ్డి, బానుచం ద్రారెడ్డి, హసన్ ఖాన్,చరణ్ కుమార్ రెడ్డి, కిషోర్ బాబు,సంతోష్,వెంకటసాయి, నరసిం హారెడ్డిలు ప్రతిభ కనబరచి మండల స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు.వీరిని హైస్కూల్ డైరెక్టర్లు బొడ్డు సాయి మహేంద్ర బాబు, పెదమల్లు చాందిని,ఆంజనేయ ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి




దర్శి, మేజర్‌న్యూస్: ఏపిటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారం కొరకు నిరసన వారంలో భాగంగా ఐదో రోజు దర్శి తాలూకా స్థాయి నిరసన కార్యక్ర మం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్ర మంలో దర్శి జోన్ లోని ఐదు మండ లాలు ఉపాధ్యాయులు నిరసన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శి పట్టణంలో ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్ర మం చేపట్టడం జరిగింది .ఈ కార్యక్రమానికి ఏ పి టి ఎఫ్ దర్శి జోన్ కన్వీనర్ ఎ. ఎల్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఎ. పి. టి. ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వాకా జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడు తూ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పట్ల ప్రభుత్వము మొండి వైఖరి నశించాలని,వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ దర్శి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు తూము శ్రీనివాసరావు, నక్క కోటేశ్వరరావు, ముండ్లమూరు మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాసరావు, కురిచేడు మండల శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఏ. వెంకటస్వామి, కాజా రహమతుల్లా, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్ కె. మస్తాన్ వలి, చక్రధర్ ,వేమా రమణయ్య, నజీరు, భోగి రెడ్డి శ్రీను, గోవిందు, రాజశేఖర్ రెడ్డి, బివినారాయణ, అమర శ్రీనివాసులు, పివి నారాయణ , నారెండ్ల శ్రీను, ఐ వి ఎల్ నారాయణమ, సందు వెంకటే శ్వర్లు, సాంబయ్య, కంట శ్రీను, హరి ప్రసాదు, ముత్యాల శ్రీను, మహిళా ఉపాధ్యాయులు మంజుల ,సులోచన, అనిత, కోటేశ్వరమ్మ, శ్రీదేవి, షాహినా బేగం, ఈశ్వరమ్మ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ విద్యుత్తుపై విజిలెన్స్ తనిఖీ

దర్శి, మేజర్‌న్యూస్: అక్రమ విద్యుత్ వాడకంపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు సోమవారం దర్శి టౌన్ మండల పరిధిలోని 40 బృందాలుగా విద్యుత్ తనిఖీలు చేపట్టి అనేక రకాల కేసులు నమోదు చేయడమే కాకుండా 2 లక్షల75 వేల5 వందలు అపరాధ రుసుము వేసినట్లు ఒంగోలు పర్యవేక్షక ఇంజనీర్ కే వెంకటేశ్వర్లు తెలిపారు 10 మంది అధికారులు 80 మంది సిబ్బంది 40 బృందాలుగా ఏర్పడి మండలంలో విద్యుత్ సర్వీసులు తనిఖీ చేశారు అనుమతి కన్నా అధిక కేటగిర్లలో విద్యుత్ వాడుకుంటున్న 16 మందికి 275500 రూపా యలు అపరాధ రుసుము విధించినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి శ్రీనివాసులు, ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ టి హైమావతి. డిఈఈ పి రవికుమార్. డి ఈ ఈ డి. హరిబాబు, ఏ ఈ కె. కోటయ్య, ఏ ఈ కోట శ్వరరావు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.